జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 107 విశాఖపట్నం | శనివారం 01 జనవరి 2022 | 8 పేజీలు | వెల : 5.00



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు






నూతన సంవత్సర శుభాకాంక్షలు

.... మేనేజింగ్ డైరెక్టర్


# ఉత్తరాఖండ్‌పై బీజేపీ ఫోకస్..

## మేజర్ ధ్యాన్ చంద్ స్పోర్ట్స్ వర్సిటీకి శంకుస్థాపన చేయనున్న ప్రధాని మోడీ..

ఉత్తరప్రదేశ్ : మినీ సార్వత్రిక సమరాన్ని తలపిస్తున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది బీజేపీ నాయకత్వం. గెలుపే ధ్యేయంగా వ్యూహాల్ని రచిస్తోంది కాషాయదళం. మొన్నటిదాకా ఉత్తరప్రదేశ్‌లో వరుసపెట్టి పలు ప్రాజెక్టుల్ని ప్రారంభించిన ప్రధాని మోడీ.. లేటెస్ట్‌గా ఉత్తరాఖండ్‌పై దృష్టి పెట్టారు. జనవరి 2న మీరట్‌లో ప్రధాని మోడీ పర్యటించనున్నారు. మధ్యాహ్నం 1 గంటలకు మేజర్ ధ్యాన్ చంద్



స్పోర్ట్స్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేయనున్నారు. మీరట్‌లోని సర్ధానా పట్టణంలోని సల్వా, కాలీ గ్రామాల్లో సుమారు రూ.700 కోట్ల అంచనా వ్యయంతో యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నారు. మీరట్‌లో ప్రధాని పర్యటించడం ఇది నాలుగోసారి. ప్రధాని కాకముందు 2014 ఎన్నికల్లో పశ్చిమలో తొలి ఎన్నికల ర్యాలీని మీరట్ నుంచే శ్రీకారం చుట్టారు. ఇక్కడి నుంచి మారేత్-సహారన్‌పూర్‌తో సహా మొరాదాబాద్ డివిజన్‌లోని 71 అసెంబ్లీ స్థానాలను ఆయన నిర్వహించారు. దీని తర్వాత 2017 విధానసభ ఎన్నికల్లో ప్రధాని మోడీ కూడా మీరట్‌కు వచ్చారు. ఆయన రెండో ర్యాలీ కూడా శతాబ్దినగర్‌లో జరిగింది. దీని తర్వాత, 2019 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మూడోసారి మీరట్‌కు వచ్చారు ప్రధాని మోడీ. ఇక్కడి మోడీపురం శివయ్య టోల్ దగ్గర జరిగిన ర్యాలీలో ప్రసంగించారు. మీరట్‌లో ప్రధాని నరేంద్ర మోడీ (మిగతా 2లో..)

# టెక్స్ టైల్స్ రంగంపై జీఎస్టీ పెంపు నిర్ణయం వాయిదా..

## చేనేత రంగాన్ని ఆదుకోవాల్సిన అవసరముందన్న మంత్రి బుగ్గన..

ఢిల్లీ : వస్త్ర వ్యాపారులపై ఊరట లభించింది. జనవరి నుంచి పెంచిన పన్ను అమలు చేయాలని జీఎస్‌టీ కౌన్సిల్ నిర్ణయం వాయిదా పడింది. టెక్స్ టైల్స్ రంగంపై జీఎస్టీ 5 శాతం నుండి 12శాతం పెంపు నిర్ణయం వాయిదా వేసుకున్నారు. ఇవాళ ఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయం చేశారు. మరికాసేపట్లో వివరాలు వెల్లడించనున్న ఆర్థిక మంత్రి నిర్మాలా సీతరామన్. 5శాతం నుండి 12 శాతం పెంపు నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన తెలంగాణా సహా పలు రాష్ట్రాలు. కౌన్సిల్ తాజా నిర్ణయంతో రేపటి




నుండి అమలులోకి రావాల్సిన పెంపు నిర్ణయం వాయిదా పడింది. ఇదిలావుంటే తాము కూడా కేంద్ర తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించినట్లుగా తెలిపారు ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి. తమ రాష్ట్రంలో అధికంగా చేనేత కార్మికులు ఉన్నారని.. వారిపై జీఎస్టీ నిర్ణయ ప్రభావం ఉంటుందని అన్నారు. అందుకే చేనేత వస్త్రాల మీద 12 శాతం జీఎస్టీ వేయాలన్న ప్రతిపాదనను ఏపీ సహా చాలా రాష్ట్రాలు వ్యతిరేకించాయని అన్నారు. అందుకే పెంపు ప్రతిపాదనలను జీఎస్టీ కౌన్సిల్ పక్కన పెట్టిందన్నారు. పాలిమర్, కాటన్ వస్త్రాల ఉత్పత్తి శాతంపై ఎలాంటి డేటా లేదని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో కాటన్ వస్త్రాల వాడకం ఉందని.. చేనేత కార్మికులను ఆదుకోవాలని సీఎం జగన్ కోరడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. చేనేత కార్మికులకు, వ్యాపారులకు ఎలాంటి నష్టం(మిగతా 2లో..)

# దేశానికే ఆదర్శం నాడు-నేడు

- ఆన్‌లైన్ ఎగ్జామ్‌సెంటర్‌ను ప్రారంభిస్తున్న సజ్జల, పక్కన వీసీ రాజశేఖర్ తదితరులు
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి
- ఏఎన్‌యూలో పలు మౌలిక వసతులకు ప్రారంభోత్సవం



ఏఎన్‌యూ: ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో నూతన శకానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాంది పలికారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో కోటి రూపాయాలతో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ ఎగ్జామ్ సెంటర్, రూ.ఏడు కోట్లతో నిర్మించిన క్రీడా వసతి గృహం, అతిథి గృహాన్ని గురువారం సజ్జల రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో నాడు-నేడు (మిగతా 2లో..)

# అరుణాచల్ ప్రదేశ్ మాదే: చైనా



బీజింగ్ : భారత దేశం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ పట్టించుకోకుండా అరుణాచల్ ప్రదేశ్ తమదేనని చైనా మరోసారి చెప్పింది. అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్‌గా పేర్కొంటూ బుధవారం తన మ్యాప్‌లో 15 ప్రాంతాల పేర్లను మార్చిన సంగతి తెలిసిందే. ఈ రాష్ట్రానికి చైనీస్‌లో జంగ్నన్ అని పేరు పెట్టింది. 90 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంగల భూమి తనదేనని పేర్కొంది. జంగ్నన్‌లోని ప్రదేశాలకు చైనీస్ అక్షరాలు, రోమన్, టిబెటన్ అక్షరాల్లో ఈ పేర్లను రాసింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు చైనా తన భాషలో పేర్లను మార్చినట్లు వస్తున్న వార్తల గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించినపుడు భారత దేశ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి స్పందించారు. ఈ కథనాలను గమనించినట్లు తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్ గతంలో, ప్రస్తుతం, భవిష్యత్తులో ఎన్నటికీ భారత దేశంలో అంతర్భాగమేనని తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు, ప్రదేశాలకు కొత్తగా కనిపెట్టిన పేర్లను పెట్టడం వల్ల ఈ యథార్థం మారబోదని చెప్పారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు, (మిగతా 2లో..)

# టీకాకరణపై మాట నిలబెట్టుకోని మోదీ ప్రభుత్వం : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శుక్రవారం మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. 2021 చివరికల్లా అర్హులైనవారందరికీ పూర్తిగా కోవిడ్-19 టీకాలు అందజేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని ఓ ట్వీట్‌లో మండిపడ్డారు. 2021 చివరికల్లా అర్హులందరికీ కోవిడ్-19 వ్యాక్సినేషన్ పూర్తవుతుందని ఆశిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం జూన్ నెలలో సుప్రీంకోర్టుకు తెలిపిన సంగతి తెలిసిందే. 2021 పూర్తయి, 2022 రాబోతున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ శుక్రవారం ట్విటర్ వేదికగా ఘాటుగా స్పందించారు. “2021 చివరికల్లా అందరికీ రెండు డోసుల వ్యాక్సిన్ అందజేస్తామని కేంద్రం వాగ్దానం చేసింది. నేడు సంవత్సరం ముగియబోతోంది. దేశం వ్యాక్సిన్ నుంచి ఇంకా దూరంగానే ఉంది. మరో వాగ్దానం మట్టి కరిచింది” అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం, దేశవ్యాప్తంగా శుక్రవారం మధ్యాహ్నానికి 144.67 కోట్లకుపైగా కోవిడ్-19 వ్యాక్సిన్ డోసులను ప్రజలకు ఇచ్చారు. 84.51 కోట్ల మంది లబ్ధిదారులకు మొదటి మోతాదు టీకాను ఇచ్చారు. 60.15 కోట్ల మంది లబ్ధిదారులకు రెండు మోతాదుల టీకాలను ఇచ్చారు. 18 ఏళ్ళ వయసు పైబడినవారు వ్యాక్సిన్ తీసుకునేందుకు అర్హులు.






# నిన్న అలా... నేడు ఇలా..!

## అంబేద్కర్ తో హక్కులు రాలేదు

### అది జగ్జీవన్‌రామ్ ఘనత : ఎమ్మెల్యే శ్రీదేవి
### మండిపడుతున్న దళిత సంఘాలు
### క్షమాపణ చెప్పాలని డిమాండ్

గుంటూరు విజయవాడ ప్రజా పాలన 31 డిసెంబర్ : తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి వి.వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు గతం లో అమరావతి రాజధాని రైతులను పెయిడ్ ఆర్టిస్ట్ లని తూలనాడారు. గుంటూరులోని లాడ్జ్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ నిలువెత్తు విగ్రహం చూసి ఇది అంబేద్కర్ ఇదేనా అని ప్రశ్నించారు అలానే రెడ్ల తోనే రాష్ట్రానికి నష్టం నువ్వు పోస్టింగ్ కోసం నా కాళ్లు పట్టుకున్నావు అని ఒక సీఐపై మండిపడ్డారు తాజాగా ఆమె గురువారం రాజమహేంద్రవరం లో జరిగిన నాల్గవ ప్రపంచ మాదిగ దినోత్సవం కార్యక్రమంలో ఏకంగా దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై నోరు జారారు బాబు జగ్జీవన్ రామ్ ని పూర్తిగా తీసుకోవాలి అంబేద్కర్ ద్వారా హక్కులు వచ్చాయా రాలేదు రాజ్యాంగ హక్కులను జగ్జీవన్రాం మనకు అమలు చేశారు ఈరోజు నా రాజకీయంగా సామాజికంగా మనం ఎదుగుతున్నాం అంటే అది జగ్జీవన్రామ్ ఘనతే నేను ఆయనకు శిరసు వంచి నమస్కరిస్తున్నా అని అన్నారు అంబేద్కర్ ద్వారా మనకు హక్కులు రాలేదంటూ ఆమె మాట్లాడిన తీరు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది దీనిపై దళిత సంఘాలు మండిపడుతున్నాయి దళిత బహుజనుల ఆరాధ్యదైవం అంబేద్కర్ ను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే శ్రీదేవి దళిత బహుజన జాతులకు క్షమాపణ చెప్పాలి ఇంతకుముందు కూడా అంబేద్కర్ ఎవరో తెలియనట్లు మాట్లాడారు ఆయన కల్పించిన రిజర్వేషన్ ఆమె ప్రజాప్రతినిధిగా ఉన్నారనే విషయం మర్చిపోకూడదు అంబేద్కర్ ను తక్కువ చేసి మాట్లాడితే ఖబర్దార్ అంటూ పలువురు దళిత నేతలు హెచ్చరించారు వెంటనే ఆమెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు

**అజ్ఞానం తోనే వ్యాఖ్యలు ...**

అజ్ఞానంతో ఎమ్మెల్యే శ్రీదేవి అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేశారు జగ్జీవన్ రామ్ ను ఒకటి ఎందుకు ఆయన్ను అవమానించడం ఏమిటి? ఆమెకు చదువు సంస్కారం ఉన్నాయా దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు హక్కులకోసం అంబేద్కర్ కృషి చేశారు అమరావతి పరిరక్షణ సమితి నేత శ్రీనివాస్ రావు అన్నారు

**శ్రీదేవి పై చర్యలు తీసుకోవాలి : వర్ల రామయ్య**

వైసిపి ఎమ్మెల్యే శ్రీదేవి అంబేద్కర్ ను కించపరచడం దారుణమని వెంటనే ఆమె పై చర్యలు తీసుకోవాలని టిడిపి పొలిట్బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు మొట్టమొదటి నుంచి వైసీపీ నాయకులు డాక్టర్ అంబేద్కర్ అంటే వ్యక్తం చేస్తున్నారు పలు దఫాలుగా ఆ పార్టీ ముఖ్య నాయకులు కూడా మనం చూశాం ఇప్పుడు సాక్షాత్తు ఎమ్మెల్యే శ్రీదేవి అంబేద్కర్ ను కించపరచడం దారుణం శిక్షార్హం వెంటనే ఆమె పై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను..
## నేను దూషించలేదు

**కావాలనే కొంత మంది వ్యక్తులు నాపై దుష్ప్రాచారం చేస్తున్నారు**

**నేను మాట్లాడే మాటల్లో తప్పులు దొర్లి ఉంటే అంబేద్కర్ వాదులు క్షమించాలి**

**దళితులపై చిన్న చూపుతో ఎల్లో మీడియా దిగజారుడు దుష్ప్రాచారం**

**నేను ఈ స్థాయిలో నిలబడేందుకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలే తోడ్పాటునిచ్చాయి**

**వీడియో ఎడిటింగ్ చేసి తప్పుడు ప్రచారం చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాను**

**తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ వుండవల్లి శ్రీదేవి**



గుంటూరు. ప్రజాపాలన :దళిత బహుజనుల దేవుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను తాను అవమానపరిచేలా మాట్లాడలేదని..ఆయన రాసిన రాజ్యాంగం వల్లే తాను ఈ స్థాయిలో నిలబెట్టాయని తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యురాలు, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వుండవల్లి శ్రీదేవి అన్నారు.. ప్రపంచ 4వ మాదిగ మహాసభలో తాను ప్రసంగంపై దుష్ప్రాచారం చేస్తూ కొంత మంది వ్యక్తులు ఎడిటింగ్ చేసిన వీడియోను విడుదల చేసిన నేపథ్యంలో స్పందించిన ఆమె ఘటనను తీవ్రంగా ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు. తన ప్రసంగంలో తెలియక తప్పులు దొర్లి ఉంటే అంబేద్కర్ వాదులు, దళిత బహుజనులు క్షమించాలని ఉద్దేశ్యం పూర్వకంగా తాను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదన్నారు..ఆయన రాసిన రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్న ఏ ఒక్కరూ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కించపరచేలా మాట్లాడరని..ఉన్నత స్థానాల్లో వెలుగుతున్న దళిత బహుజనులపై జరుగుతున్న కుట్రల్లో భాగమే ఇలాంటి తప్పుడు ప్రచారాలకు మూలం అన్నారు...

**అంబేద్కర్, జగ్జీవన్ రాం దళితులకు రెండు కళ్లులాంటి వాళ్లు**

అంబేద్కర్ రాసిన రాజ్యాంగం 75 ఏళ్లుగా విభిన్న కులాలు, మతాలు, జాతులు, అందరూ సమానంగా అనుభవిస్తూ నేడు ఉన్నత స్థితికి తీసుకొచ్చిందని ఆ ఫలాలు అనుభవిస్తున్న బహుజనులు ఎదుగుదల ఓర్చుకోలని కొందరూ వ్యక్తులు కులాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తొలి నాళ్లలో కొంత మంది కుల వాదులు వ్యతిరేకించినప్పటికి..ఆయనతో పాటు రాజ్యాంగ కమిటీ సభ్యుడిగా పని చేసిన బాబు జగ్జీవన్ రాం పార్లమెంటులో రాజ్యాంగ ప్రతి ఫలాలలను కింది స్థాయికి చేర్చేందుకు బలియంగా కృషి చేశారు.. అంబేద్కర్ మరణానంతరం రాజ్యాంగాన్ని అతి దగ్గరగా తెలుసుకున్న బాబు జగ్జీవన్ రాం వేసిన బాటలు..కొంత సత్ఫలితాలు ఇచ్చాయని భావాన్ని ఎమ్మెల్యే శ్రీదేవి వ్యక్త పరిచారు....

**ఈ కుట్ర వెనుకున్న ఎవరున్న వదిలిపెట్టేది లేదు**

రాష్ట్రంలో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుతున్న నేపథ్యంలో కులాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందేందుకు ఎల్లో మీడియాతో కలిసిన కొంత మంది దుష్ప్రాచారానికి పూనుకున్నారన్నారు..లేని పోని ఆరోపణలతో నాపై విష ప్రచారం చేస్తూ నేను మాట్లాడిన వీడియోని ఎడిటింగ్ చేసి...సోషల్ మీడియాలో విడుదల చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని..భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే శ్రీదేవి తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులు ఉన్నతాధికారులతో మాట్లాడనున్నట్లు వెల్లడించారు.

**నేను చిన్ననాటి నుంచి అంబేద్కర్ వాదినే**

అంబేద్కర్ వాదిగా చిన్నప్పటి నుంచి ఎదుగుతున్న నేను అటూ వైద్య వృత్తిలో, ఇటూ రాజకీయ రంగంలో పేద, బడుగు బలహీన వర్గాలకు సేవలు అందిస్తున్నానన్నారు. ఎస్సీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన నేను ఉన్నతంగా రాణిస్తున్న నేపథ్యంలో కొంత మంది తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. కుల,మతాలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో నడుస్తున్న మేమంతా..అంకిత భావంతో పని చేస్తున్నామని ప్రజల్లో తప్పుడు భావాలు తీసుకెళ్లడంతో ఏ ఒక్కరూ లబ్ధి పొందాలేరని నిజం తెలుసుకోవాలని మెసలుకోవాలన్నారు..

## ఫ్యాన్ లో మరో రఘురామ!



నెల్లూరు, డిసెంబర్ 31, :ఏపీలో అధికార వైసీపీ ప్రతిపక్షాలు ఏ స్థాయిలో విమర్శలు చేస్తున్నాయో అందరికీ తెలిసిందే. వైసీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ప్రతిపక్ష టీడీపీ ఎప్పుడు ఏదొక అంశంపై విమర్శలు చేస్తూనే ఉంటుంది. టీడీపీనే కాదు జనసేన, కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు సైతం జగన్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. తాజాగా బీజేపీ సైతం జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం మొదలుపెట్టిన విషయం తెలిసిందే.అయితే ప్రతిపక్షాలే కాదు?వైసీపీ నుంచి గెలిచిన ఎంపీ రఘురామకృష్ణంరాజు సైతం?తమ సొంత పార్టీపై ఎలాంటి విమర్శలు చేస్తున్నారో అందరికీ తెలిసిందే. గత రెండేళ్లుగా ఢిల్లీలో ఉంటూ రచ్చబండ పేరిట..రఘురామ వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇలా రెబల్‌గా మారిన రఘురామపై వైసీపీ కూడా ఎదురుదాడి చేస్తుంది. ఆయనకు చెక్ పెట్టాలని నానా ప్రయత్నాలు చేస్తుంది. కానీ చెక్ పెట్టడం సాధ్యం కావడం లేదు. మధ్యలో ఒకసారి అరెస్ట్ చేసి ఇబ్బంది పెట్టడానికి ట్రై చేశారుగానీ?పెద్దగా అది కూడా వర్కౌట్ కాలేదు. ఇప్పటికీ రఘురామ, వైసీపీపై విరుచుకుపడుతూనే ఉన్నారు.రఘురామతోనే వైసీపీకి తలనొప్పి ఉంది అనుకుంటే ఇప్పుడు సీనియర్ ఎమ్మెల్యే ఆనం రామ్ నారాయణరెడ్డితో మరొక ఇబ్బంది వచ్చింది. మొదట్లోనే ఆనం?ప్రభుత్వంలో ఉన్న లోపాలని ఎత్తి చూపారు. మొదట్లో అధికారులు సరిగగా పనిచేయడం లేదని, అలాగే మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌పైన బహిరంగంగానే విమర్శలు చేశారు. తాజాగా పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే రాష్ట్రంలో నక్సలిజం, టెర్రరిజం తగ్గుముఖం పట్టిందని, అయితే లోకల్ మాఫియా పేట్రేగిపోతోందని, లోకల్ మాఫియాతో కొందరు పోలీసులు చేతులు కలిపారంటూ పోలీస్ శాఖపై ఫైర్ అయ్యారు.ప్రజల్లో నమ్మకం భరోసా కల్పించాల్సిన పోలీసులే ఇలాంటి చర్యలకు పాల్పడటం దారుణమని, పోలీస్ స్టేషన్‌కు వెళ్తే న్యాయం జరుగుతుందన్న నమ్మకం ప్రజల్లో రోజురోజుకూ సన్నగిల్లుతోందని అన్నారు. ఇలా ఆనం డైరక్ట్‌గా కామెంట్ చేయడంపై వైసీపీ పెద్దలు ఏమన్నా చర్యలు తీసుకుంటారా లేక ఆయన్ని కూడా పార్టీ నుంచి సైడ్ చేసే కార్యక్రమం చేస్తారో చూడాలి. ఇప్పటికే ఆనంని సైడ్ చేసే కార్యక్రమం జరుగుతుందని తెలుస్తోంది. కొందరు వైసీపీ పెద్దలు వెంకటగిరిలో నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి కుమారుడు రామ్ కుమార్ రెడ్డిని ప్రోత్సహిస్తున్నారు. ఆనంని సైడ్ చేయడానికే ఇదంతా చేస్తున్నట్లు కనిపిస్తోంది. మరి వైసీపీలో ఆనం భవిష్యత్ ఎలా ఉంటుందో చూడాలి

## కొత్త ఏడాది
## పెరగనున్న బంగారం ధరలు



ముంబై, డిసెంబర్ 31, : కొత్త సంవత్సరంలో పసిడి ధరలు భగ్గుమనేలా కనిపిస్తోంది. దేశంలో మహిళలు బంగారానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్ల సీజన్‌లో అయితే చెప్పనవసరం లేదు. బంగారం ధరలు పెరిగేందుకు ఎన్నో కారణాలు ఉన్నా.. కొనుగోళ్లు మాత్రం ఆగవు. ప్రతి రోజు పెద్ద ఎత్తున వ్యాపారం జరుగుతూనే ఉంటుంది. ఈ కొత్త సంవత్సరంలో బంగారం కొనుగోలు చేద్దామనే వారికి షాకివ్వనుంది. కరోనా కొత్త వేరియంట్ భయాందోళనలు, ద్రవ్యోల్బణం ఒత్తిళ్లు, అమెరికా డాలర్ బలోపేతం వంటి తదితర అంశాల కారణంగా వచ్చే ఏడాది బంగారం ధర దాదాపు రూ.55వేల మార్క్ దాటే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు వెల్లడిస్తున్నారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో 10 గ్రాముల బంగారం రూ.56,200లతో ఆల్‌టైమ్ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే.ఇక ఈ ఏడాదిలో కాస్త తగ్గుముఖం పట్టినా.. వచ్చే ఏడాది మాత్రం భారీగా పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. కొత్త సంవత్సరంలో పుంజుకునే అవకాశం ఉందని నిపుణులు వెల్లడిస్తున్నారు. ప్రస్తుతం 10 గ్రాముల ధర రూ.48వేలకు చెరువలో ఉంది. అయితే ఈ ఏడాదిలో మదుపర్లు ఈక్విటీల్లో ఇన్వెస్ట్‌ల మదుపునకు పరుగులు పెట్టడం కారణంగానే బంగారం ధర తగ్గుముఖం పట్టిందని విశ్లేషకులు చెబుతున్నారు. వచ్చే ఆరు నెలల్లో బంగారం పెరిగే అవకాశం ఉందంటున్నారు. వచ్చే సంవత్సరం బంగారం 10 గ్రాముల ధర రూ.51,800 నుంచి రూ.55,000 వరకు దూసుకుపోయే అవకాశం కనిపిస్తోంది.

## ఉత్తరాఖండ్‌పై బీజేపీ ఫోకస్..

(మొదటి పేజీ తరువాయి)

పర్యటించడం ఇది నాలుగోసారి. ఎన్నికల ప్రకటన తర్వాత ప్రధాని మోడీ ముజఫర్‌నగర్ లేదా బరౌత్‌లో ర్యాలీ నిర్వహించనున్నారు.

**అఖిలేష్ యాదవ్‌కు గట్టి దెబ్బ**

ఇదిలావుంటే ఉత్తరప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు సమాజ్‌వాదీ పార్టీకి భారీ దెబ్బ పడింది. ఆ పార్టీకి చెందిన కీలక నేత శత్రుద్ర ప్రకాశ్ బీజేపీలో చేరారు. ఇది ఎస్పీకి పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. ఎందుకంటే ప్రకాష్‌ను ఎస్పీ అధినేత ములాయం సింగ్ యాదవ్‌కు సన్నిహితుడు. అతను శాసన మండలిలో పార్టీకి బలమైన నాయకుడు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు స్వతంత్ర దేవ్‌సింగ్‌ను పార్టీలో చేర్చుకున్నారని, వెలుగు రాకతో బీజేపీ బలపడుతుందన్నారు. మరోవైపు సోషలిస్టు ఉద్యమం దారి తప్పిందని బీజేపీ జాయినింగ్ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ వాజ్‌పేయి అన్నారు.

## టెక్స్ టైల్స్ రంగంపై
## జీఎస్టీ పెంపు నిర్ణయం వాయిదా..

(మొదటి పేజీ తరువాయి)

జరగకూడదని.. చేనేత మీద లక్షలాది మంది కార్మికులు ఆధారపడి ఉన్నారని తెలిపారు. చేనేత రంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉందని.. చేనేత వస్త్రాల మీద ప్రస్తుతం ఉన్న 5% జీఎస్టీ కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని నిర్ణయించామన్నారు.జనవరి 12న జరిగే హోంశాఖ కార్యదర్శి సమావేశంలో విభజన చట్టం పెండింగ్ అంశాలను ప్రస్తావిస్తామన్నారు ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి. దక్షిణ రాష్ట్రాల మండలి సమావేశంలో విభజన చట్టం పెండింగ్ అంశాలపై కేంద్రం హోంశాఖ కార్యదర్శి, ప్రధానమంత్రి కార్యాలయం అధికారులతో మాట్లాడుతామని తెలిపారు. వచ్చే బడ్జెట్ లో దుగ్గరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరినట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ లాంటి ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనకు రాయితీలు, వెనుకబడిన ప్రాంతాలకు కేబీకే ప్యాకేజీ ఇవ్వాలని.. నడికుడి– శ్రీకాళహస్తి, కడప – బెంగుళూర్ రైల్వే, కోటిపల్లి, రాయదుర్గం లైన్లతో పాటు పెండింగ్ రైల్వే ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరడం జరిగిందన్నారు.

## దేశానికే ఆదర్శం నాడు-నేడు

(మొదటి పేజీ తరువాయి)

పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంస్కరణలు ప్రారంభించారని చెప్పారు. ఈ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. భావితరాల ప్రయోజనాల పరిరక్షణకు ముఖ్యమంత్రి దార్శనికతతో ముందుకు సాగుతున్నారని వెల్లడించారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థికి నాణ్యమైన ఉచిత విద్యను అంకితభావంతో అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒకేసారి 16 మెడికల్ కాలేజీల ఏర్పాటు చరిత్రాత్మకమని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ ఆచార్య పి.రాజశేఖర్, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్, ట్రైనింగ్ సలహాదారు చల్లా మధుసూధన్‌రెడ్డి, ఏపీఎస్ఎఫ్ఎల్ చైర్మన్ పి.గౌతమ్‌రెడ్డి, ఏఎన్‌యూ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ బి.కరుణ, ప్రిన్సిపాల్ ఆచార్య ఈ. శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచల్ ప్రదేశ్ మాదే: చైనా

(మొదటి పేజీ తరువాయి)

ప్రదేశాలకు చైనా పేర్లు పెడుతుండటం ఇదే మొదటిసారి కాదన్నారు. 2017 ఏప్రిల్‌లో కూడా ఇదే విధంగా ప్రయత్నించిందన్నారు. భారత దేశం స్పందనపై ప్రతిస్పందించాలని శుక్రవారం మీడియా కోరినపుడు చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి ఝావో లిజియాన్ మాట్లాడుతూ, చైనా టిబెటన్ అటానమస్ రీజియన్‌కు చెందినదే దక్షిణ టిబెట్ అని, అది చైనా అంతర్భాగమని చెప్పారు. అనేక సంవత్సరాల నుంచి వివిధ వర్గాలకు చెందినవారు అక్కడ నివసిస్తున్నారని, ఆ ప్రాంతానికి వేర్వేరు పేర్లు పెట్టారని అన్నారు. ఆ ప్రాంతం ప్రామాణిక నిర్వహణ కోసం చైనాకు సంబంధించిన సమర్థ అధికారులు నిబంధనల ప్రకారం సంబంధిత ప్రాంతాలకు పేర్లు పెట్టినట్లు వివరించారు. చైనా నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ స్టాండింగ్ కమిటీ అక్టోబరు 23న ఆమోదించిన కొత్త సరిహద్దు చట్టం జనవరి నుంచి అమల్లోకి రాబోతోంది. చైనా భౌగోళిక సరిహద్దులను కాపాడుకోవడం కోసం ఈ చట్టాన్ని చేసినట్లు ప్రభుత్వం తెలిపింది.

## నూతన సంవత్సర వేడుకలకు మంత్రి పేర్ని నాని దూరం



మచిలీపట్నం , ప్రజాపాలన ప్రతినిధి : ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది 2022 నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి పేర్ని వెంకట్రామయ్య ( నాని) శుక్రవారం ఉదయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మన రాష్ట్రంలో సైతం ఒమిక్రాన్ కేసులు శరవేగంగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నూతన సంవత్సరం వేడుకలు తాను జరుపుకోవడం లేదని మంత్రి తెలిపారు. కొత్త సంవత్సర వేడుకలు మీ కుటుంబ సభ్యుల మధ్యలో మీరు ఆనందంగా జరుపుకోవాలని నేను కోరుకుంటున్నాను. కొత్త ఏడాది వేడుకల తర్వాత ఒకవేళ ఒమిక్రాన్ లక్షణాలు వస్తే, కుటుంబం మొత్తం బాధ పడాలి కాబట్టి ముందు జాగ్రత్తలు తప్పనిసరి అని ఆయన అన్నారు. కోవిడ్ నివారణకు రెండు వాక్సిన్లు తీసుకున్నవారు ఒకవేళ హొటళ్లు, రెస్టారెంట్లలో బహిరంగంగా వేడుకలు చేసుకునే వారు, ఎంతో కొంత భౌతిక దూరం పాటించాలని అలాగే మాస్కు ధరించి గతంలో మాదిరిగానే శానిటైజర్లు వినియోగించాలని మంత్రి అన్నారు. ప్రస్తుతం ఒమిక్రాన్ విస్తరిస్తున్న దృష్ట్యా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, నియోజకవర్గం ప్రజలు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు ఎవరు తనను కలవడానికి రావద్దని తాను అందుబాటులో ఉండటం లేదని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జీఎస్టీ పెంపుపై వస్త్ర వ్యాపారుల నిరసన



భీమవరం, డిసెంబర్ 31 (ప్రజాపాలన ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం పెంచిన జి.ఎస్.టిని తగ్గించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేస్తున్న క్లాత్, రెడీ మేడ్ వ్యాపారస్తులు రెండోరోజు శుక్రవారం కూడా పట్టణంలో ఆందోళన నిర్వహించారు. వస్త్ర దుకాణాలను బందుచేసి వ్యాపారులు నల్లబ్యాడ్జీలు ధరించి పట్టణంలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంకు చేరుకుని ఆయనకు వినతిపత్రం అందించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చిన్ని బాబురావు, కార్యదర్శి మాణిక్యాలరావు, అమ్మ సిల్క్ యాజమాన్యం మావూరి సుందర్రావు తదితరులు శాసనసభ్యులు గంధి శ్రీనివాసుకు పరిస్థితులను పూర్తిగా వివరించారు. ఇప్పటికే వస్త్ర వ్యాపారాలలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని 5 నుండి 12 శాతంకు పెంచడం దారుణమని ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని వారు కోరారు. దీనిపై శాసనసభ్యులు మాట్లాడుతూ వస్త్ర వ్యాపారుల సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## జగనన్న కాలనీలలో ఆధునిక వసతులు



భీమవరం, డిసెంబర్ 31 (ప్రజాపాలన ప్రతినిధి) :జగనన్న కాలనీలలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులను ఏర్పాటుచేసే దిశగా చర్యలు తీసుకున్నామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో తాసిల్దార్ ఏ వి రమణరావు, మున్సిపల్ ఎంఈ శ్రీకాంత్, డిఈ రాజారావులతో ఆయన మాట్లాడారు .విస్సాకోడేరు, గునుపూడి లేఅవుట్ లకు సంబంధించి పూడిక పనులపై ఆయన ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలను ఆధునిక వసతులతో రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకురావాలని అన్నారు. ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఏర్పాటుచేయాలనే దిశగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. పట్టణానికి సంబంధించి విస్సాకోడేరు, గునుపూడి లేఅవుట్లకు త్వరితగతిన పూడిక పనులు పూర్తి చేస్తామని శాసనసభ్యులు తెలిపారు. ఈసమావేశంలో ఏఎంసీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు పాల్గొన్నారు.

## జీ తెలుగులో ప్రేమ ఎంత మధురం టైటిల్ సాంగ్ కాంటెస్ట్




గుంటూరు,ప్రజాపాలన : కొత్తదనానికి మారుపేరైన జీ తెలుగు 2022లో తన ప్రేక్షకులని అలరించడానికి, ఆర్య-అనులకి అభిమానులకి మధ్య ఒక వారధిగా మారబోతుంది. అవును, 'మధురమే ప్రేమ మధురమే' అని అందరి హృదయాలని గెలుచుకున్న ఈ పాటలో అను, ఆర్యలు మాత్రమే అభిమానులు కూడా కనిపించవచ్చు. జీ తెలుగు వారు ప్రేమ ఎంత మధురం టైటిల్ సాంగ్ కాంటెస్ట్ ను జనవరి 1 నుండి జనవరి 16 వరకు నడుపనున్నారు. మీరు మీ ప్రేమ కథను అందరికి చెప్పాలని అనుకుంటే, ప్రపంచం మీ కథని వినాలని అనుకుంటే, ఆర్యవర్ధన్ (వెంకట్ శ్రీరామ్) – అను (వర్ష హెచ్ కే) తో టైటిల్ సాంగ్ లో కనిపించాలని అనుకుంటే, పూర్తి వివరాలతో వెబ్ సైట్ లో లాగిన్ అవ్వాలి. ఈ అవకాశం జనవరి 1 నుండి జనవరి 16 వరకు మాత్రమే. జీ తెలుగు వారి ప్రేమ ఎంత మధురం వెబ్ సైట్ లో లాగిన్ అవండి, టైటిల్ సాంగ్ లో కనిపించే అవకాశం గెలుచుకోండి.

## దివ్యాంగునికి మూడు చక్రాల సైకిల్ ను, చంక కర్రలను ప్రదానం చేశారు: కోన రఘుపతి



బాపట్ల ప్రజాపాలన బ్యూరో : బాపట్ల లో దరివాద కొత్తపాలెం దగ్గర వైయస్సార్సీపీ నాయకులు చల్లా రామయ్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప సభాపతి కోన రఘుపతి సహకారంతో బేతపూడి బసవరెడ్డి, అనే దివ్యాంగునికి మూడు చక్రాల సైకిల్ ను,చంక కర్రలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల ముందు దరివాది కొత్త పాలెం దగ్గర నివసించే బేతపూడి బసవరెడ్డి అనే దివ్యాంగుడు మూడు చక్రాల సైకిల్ బండి మరి అలాగే చంక కర్రలు లేక చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని తెలుసుకొని ఈ రోజు ఆ దివ్యాంగునికి మూడు చక్రాల సైకిల్ బండిని,చంక కర్రలను అందజేయటం జరిగిందని అన్నారు. త్వరలో బాపట్ల నియోజకవర్గంలో వున్న దివ్యాంగులకు ఆంధ్రప్రదేశ్ ఉప సభాపతి కోన రఘుపతి సహకారంతో,ఎంపీ నందిగాం సురేష్ సహకారంతో మూడు చక్రాల బ్యాటరీ వాహనాలు,ట్రై సైకిళ్ళు,చంక కర్రలను మరియు చెవిటి మిషన్ల ను పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. అలాగే రాష్ట్రం లో వున్న దివ్యాంగుల అందరి సమస్యలను ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని పోయి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని చల్లా రామయ్య మాట్లాడారు. లిఈ కార్యక్రమంలో నాయకులు కాగిత రవి,యారం శేఖర్ బాబు,పసుపులేటి మైకేల్ రాజు,కొచ్చర్ల సుందర్ బాబు,మద్దాల రవీంద్ర పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఎస్ఐ వేణుగోపాల్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నరసరావుపేట. ప్రజాపాలన :నరసరావుపేట ట్రాఫిక్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ రిటైర్డ్ అయిన తురక వేణుగోపాల్ రిటైర్డ్ ఈ సందర్భంగా స్థానిక నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని, వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రమేష్ ని 2-1-2022 జరిగే రిటైర్మెంట్ ఫంక్షన్ కి ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సై వేణుగోపాల్ కు శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఈవీఎం స్వామి మాస్టర్ , మారు బోయిన శ్రీనివాసరావు ఎంపీపీ , నరసరావుపేట పార్లమెంటరీ యువజన అధ్యక్షులు ఎన్.బి.కె ఆంజనేయులు , మరికొంత పెద్దలని కార్యక్రమాన్ని పిలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట వడ్డెర సంఘ నాయకులు కుంచాల కోటేశ్వరావు , నరసరావుపేట వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ వేముల శివ , నరసరావుపేట బీసీ సెల్ ప్రెసిడెంట్ అచ్చి శివ కోటి , ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ జేఏసీ స్టేట్ నెంబర్ బత్తుల వెంకటేష్ , బత్తుల రాజుగారు, దేవర్ల వీరస్వామి , తన్నీరు చంద్రశేఖర్ , వల్లపు లక్ష్మణ్ వడ్డెర సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకల కు అనుమతులు లేవు: డి.ఎస్.పి



కావలి, డిసెంబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి :నూతన సంవత్సర వేడుకలను బహిరంగ ప్రదేశాలలో నిర్వహించకూడదని, అనుమతులు లేవని డిఎస్పి దేవరకొండ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల పేరుతో అర్ధరాత్రి రోడ్లపైకి రాకూడదని నూతన సంవత్సర వేడుకలను ఎవరి ఇళ్లలో వారి కుటుంబ సభ్యులతో వారు జరుపుకోవాలని తెలియజేశారు. ఒమి క్రాన్ దృష్ట్యా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని విధిగా మాస్కు ధరించాలి అని చెప్పారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని చెప్పారు. కావలి పట్టణంలో పోలీస్ సిటింగ్ ఉంటుందని చెప్పారు.

## వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే చట్టప్రకారం చర్యలు



నరసాపురం, డిసెంబర్ 31 (ప్రజాపాలన ప్రతినిధి) :వయోవృద్ధులను నిర్లక్ష్యానికి గురిచేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకొని వారికి తగున్యాయం చేయడం జరుగుతుందని సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ చైర్మన్, సబ్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ కోర్టు సమావేశ మందిరంలో శుక్రవారం సబ్ కలెక్టర్ విష్ణు చరణ్ అధ్యక్షతన సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల రక్షణ, పోషణ చట్టం 2007 ప్రకారం నిరాదరణకుగురైన వయోవృద్ధులకు చట్టప్రకారం వారికి కల్పించిన హక్కులను తెలిపి ట్రిబ్యునల్ రక్షణగా ఉంటుందని వయోవృద్ధుల పాలిట ఈచట్టం బ్రహ్మాస్త్రంగా ఉపయోగపడుతుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలనుండి ఆర్థికంగా, కుటుంబపరంగా మానసికంగా వేధింపులకు గురవుతున్నట్లు ట్రిబ్యునల్ దృష్టికి తీసుకు వస్తే తల్లిదండ్రులు, కుమారుల సమక్షంలో విచారణచేసి తగున్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి ఫీజు లేకుండా వాద, ప్రతీవాదాలకు తావులేకుండా కొడుకులు, తండ్రి సమక్షంలో విచారణ చేస్తామని అన్నారు. వయో వృద్ధులు తమకు తాము పోషించుకోలేని పరిస్థితుల్లో వారి పిల్లలు వారి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. వయో వృద్ధులు కూడా వారసత్వ ఆస్తుల వీలునామా విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ విష్ణుచరణ్ అన్నారు. సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ కమిటీ సమావేశంలో పరిపాలన అధికారి ఎస్ వి సుబ్రహ్మణ్యం, కే ఆర్ సి తహసిల్దార్ ఆర్ వి కృష్ణారావు, డివిజన్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, అడ్వకేట్ కొప్పర్తి వసుంధర, మూర్తి ఉన్నారు.

## చేవూరి మాల్యాద్రికి పలువురు పరామర్శ...



కావలి డిశంబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి :ప్రజాసంఘాల నేత ,సామాజిక కార్యాకర్త అందరికీ సుపరిచితుడు,చేవూరి మాల్యాద్రి ఇటీవల అనారోగ్యంకు గురికావడంతో విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ వైసీపీ నేత పందిటి కామరాజు,సీనియర్ పాత్రికేయులు జయప్రతాప్ రెడ్డి ,వైసీపీ నాయకులు పరుసు మాల్యాద్రి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలానే వారు మాట్లాడుతూ మాల్యాద్రి ఉన్నట్లుండి అనారోగ్యంకు గురికావటం బాధాకరమని తెలిపారు. ఎన్నో ప్రజా సమస్యలపై పోరాటం చేసిన చేవూరి మాల్యాద్రి ఆరోగ్య సమస్యకు పలువురు దాతలు ఆపన్నహస్తం కల్పించాలని వారు కోరారు.

## యు టి ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



బాపట్ల ప్రజాపాలన బ్యూరో :యు టి ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ., నూతన సంవత్సర శుభాకాంక్షలతో కర్లపాలెం యుటిఎఫ్ శాఖ మండల విద్యాశాఖ అధికారి వారి ద్వారా నూతన సంవత్సర క్యాలెండర్ ., డైరీ నీ ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి మండల యు టి ఎఫ్ అధ్యక్షులు కె .డాన్ అధ్యక్షత వహించగా మండల విద్యాశాఖ అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుట లో యు టి ఎఫ్ ముందంజలో ఉంది అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తూ విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎం.వెంకటేశ్వర్ రెడ్డి , సిహెచ్ ప్రభాకర్. ఎండి అక్రమ్ గౌరీ , మున్వర్ భాష,ఇ. పోలీసు రావు, ఆర్ రమేష్, పి వెంకటేశ్వర్లు,బి విజయ్ కుమార్, భానుప్రకాష్, రాజశేఖర్ , ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## పోలేరమ్మ జాతరకు పటిష్ట బందోబస్తు



కావలి డిశంబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి : పట్టణంలోనిపాతూరు పోలేరమ్మ అరుగువద్ద 12 సంవత్సరాల తర్వాత జరుగుతున్న పోలేరమ్మ జాతరకు కావలి డిఎస్పి ప్రసాద్‌రావు పటిష్టబందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కావలి టౌన్ సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ బాజీబాబు గుడిని సందర్శించి తెలిపారు. గుడి నిర్వాహకులు అయిన కాటా సురేంద్రరెడ్డి, కాటా శ్రీనివాసులురెడ్డి, ఈతముక్కల మురళీరెడ్డిలను సంప్రదించి జాతర నిర్వహణ నిమిత్తం తీసుకొనే పటిష్టమైన బందోబస్తు కొరకు వారితో సంప్రదించారు. ఈ పోలేరమ్మ జాతరతో పాటు కళుగోళశాంభవి అమ్మవారి జాతరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చేస్తామని తెలిపారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

## సంపాదకీయం

**శనివారం 01, జనవరి 2022**

## మాతృభాషల రక్షణతోనే గిరిజన విద్యాభివృద్ధి

సంఖ్యతో సంబంధం లేకుండా పాఠశాలలను కొనసాగించటం, గిరిజన స్థానిక భాష, లిపిని రాజ్యాంగబద్ధంగా పరిరక్షించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం, వృత్తి విద్యా కోర్సులను రూపొందించి, వాటికి అనుగుణంగా ఉపాధి కల్పించడం, మాతృభాషా వాలంటీర్లను కొనసాగించటం, ఐఎపి, సబ్‌ప్లాన్ నిధులను చిత్తశుద్ధితో కొనసాగించటం పట్ల పాలకులు దృష్టి పెడితే గిరిజనుల ఆలోచన విద్య వైపు మళ్లుతుంది. గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీల జీవన విధానం ఉన్నత స్థితికి చేరాలంటే అక్షరాస్యత చాలా కీలకం. అటువంటి విద్యనందించడంలో పాలకుల వైఫల్యాలు కోకొల్లలు. గిరిజన పిల్లల చదువుల్లో ఆంధ్రప్రదేశ్ 48.8 శాతంతో 31వ స్థానం అంటే చివరి స్థానంలో వుంది. ఇప్పటికైనా మేలుకోకపోతే అక్షరాసత్యతా శాతం పడిపోతుంది. రాజ్యాంగంలో షెడ్యూల్ తెగలకు ప్రత్యేకమైన రక్షణలు, సదుపాయాలు కల్పించబడ్డాయి. ఆర్టికల్ 46 ప్రకారం విద్య, ఆర్థిక వృద్ధి చేపడుతూ వారిని అన్ని విధాలైన సామాజిక అన్యాయాల నుంచి, దోపిడీ నుంచి రక్షించాలి. 5వ షెడ్యూల్ ద్వారా గిరిజన ప్రాంతాల పరిపాలన గవర్నర్‌కు ప్రత్యేక బాధ్యత ఇచ్చింది. 275(1) ప్రకారం షెడ్యూల్ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నోడల్ ప్యాకేజీలను కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని సూచించింది. రాజ్యాంగంలో పొందుపరచబడిన గిరిజన హక్కులను కాలరాసే విధానాలను పాలకులు అనుసరిస్తున్న నేపథ్యంలో భాష, తెగలు సమస్య, పేదరికం, నిరక్షరాస్యత, దోపిడీ, మౌలిక సౌకర్యాల లేమి వెంటాడుతున్నాయి. మాతృభాష (స్థానిక భాష) లోనే విద్యాబోధనకు ప్రాధాన్యతనిస్తే గిరిజన పిల్లలు విద్యకు చేరువ అవుతారని గిరిజన ప్రజానీకమే అనేక ప్రయత్నాలు చేసింది. చదువు కోసం తపన పడిన బడులు ఆ ప్రాంతాలలో అప్పటికి లేవు. కొద్దిపాటి చైతన్యంతో 'మా బడులు' వెలిసాయి. 'అక్షర దేవుళ్ళు, అక్షర బ్రహ్మ' వంటివి ఆవిష్కరించుకుని అక్షరాలకే పూజలు చేసేవారు. స్థానిక భాషల రక్షణ కోసం ఆ భాషలో బోధించేందుకు గిరిజనులు కృషి చేశారు. 1985 నుండి 1990 వరకు విద్య కోసం గిరిజనులు పడ్డ తాపత్రయం పరిశీలించ దగ్గదే. ఈ ప్రాంతాలలో గిరిజనులు విగ్రహాలను పూజించరు, లిపినే నమ్ముతారు. ఆ తెగల అవసరాలను గుర్తించి భాష, లిపి, సంస్కృతిని పరిశీలించాలి. తెలుగు రాష్ట్రాలలో 33 తెగలకు చెందిన గిరిజనులు వున్నారు. అక్షరాస్యత లో వెనుకబడి, విద్యకు దూరంగా ఉన్న ప్రాంతాలుగా గుర్తించి 2005లో స్థానిక భాషలో విద్యాబోధనకు విద్యాశాఖ ప్రయోగాలు మొదలుపెట్టింది. భాషా సమస్య ప్రధాన కారణంగా గుర్తించి లిపి గల భాషలు అన్నింటికీ పాఠ్య పుస్తకాలను ముద్రించారు. నిర్దేశించుకున్న కొన్ని లక్ష్యాల సాధన దిశగా గిరిజన విద్యార్థులలో విద్యపై ఆసక్తి పెంచి బడి మానేసే శాతాన్ని తగ్గించడం, గిరిజన భాష, సంస్కృతులను పరిరక్షించటం కోసం ఇంట్లో మాట్లాడే భాష, బడిలో బోధించే భాషతో తెగలను అనుసంధానం చేయాలి. దాంతో వారు విద్య పట్ల ఆకర్షితులౌతారని గిరిజన సాంస్కృతిక పరిశోధనా సంస్థ, ప్రాథమిక విద్యా పథకం సంయుక్తంగా 2006 నుంచి వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రత్యేక మాడ్యూల్స్, వాచకాలతో అమలు చేయడం మొదలు పెట్టింది. మంచి ఫలితాలను సాధించింది. ప్రస్తుత పాలకుల విధానాల వలన వాలంటీర్ల వ్యవస్థ నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తుంది. మన రాష్ట్రంలో 8 జిల్లాలలో 920 పాఠశాలలలో, స్థానిక లిపి గల భాషలను 811 మంది వాలంటీర్లు బోధిస్తునారు. ఆగస్టు నెలలో పాఠశాలలు తెరిచినా ఇంతవరకూ స్థానిక భాషలకు చెందిన వాలంటీర్ల నియామకం లేదు. కరోనాకు ముందు కూడా ఇటువంటి పరిస్థితి ఉన్న కారణంగా పిల్లలు పూర్తిగా బడులకు దూరం అయ్యారు. పిల్లలు లేరని, తక్కువ సంఖ్యలో ఉన్నారని ఈ లోపల వందల సంఖ్యలో బడులను మూసేస్తున్నారు. కోయ, కొండ, కోలామి, కుయి, ఆదివాసీ ఒరియా, సవర, గోండి భాషలకు లిపి ఉంది. ఇవి రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్నాయి. పెద్ద తెగగా ఉన్న జాతాపు భాషకు లిపి లేదు. లిపి లేకపోవడం కూడా వెనుకబాటుకు ఒక కారణం. లిపి ఉన్న భాషలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. స్వాతంత్ర్యం రాకమునుపు పర్లాకిమిడి ప్రాంతానికి చెందిన గిడుగు వెంకట రామమూర్తి గిరిజన జాతుల విద్యాభివృద్ధి అభ్యుదయానికి, ఐక్యతకు సుమారు వంద సంవత్సరాల క్రితమే సవర సంస్కృతి, భాషలపై నిఘంటువును తయారు చేసి వర్ణమాల రూపకర్త అయ్యారు. అన్నిటికంటే ముఖ్యమైనది గిరిజన మాతృభాష బోధన తెలుగు లిపిలో జరుగుతున్నది. కాబట్టి తెలుగు భాష నేర్చుకోవడం సులభం అవుతుంది. విద్యార్థి ఆలోచనా సరళిని అభివృద్ధి చేస్తుంది. ఈనాటికీ 33 తెగలుగా గల ఆదివాసులు స్థానిక భాషలకు లిపిని సమకూర్చే బాధ్యత ప్రభుత్వాలదే. అంతేకాక జన గణన తెగల వారీగా చేపట్టకపోతే అంతరిస్తున్న ఆదిమ తెగలు గురించి తెలిసే అవకాశం లేదు. గిరిజనులు ఐటీడీఏ లక్ష్యాలను ఎలా నెరవేస్తారు? ఈ పరిణామాలన్నీ గిరిజనుల హక్కులు, ఉనికిని నిర్వచిస్తున్న రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్ స్ఫూర్తిని నీరుగార్చేలా ఉన్నాయి. లిపి గల గిరిజన మాతృభాషలను బోధించే వాలంటీర్లను కొనసాగించడం లేదు. అన్ని ఐటీడీఏ లలో ఇదే పరిస్థితి ఉంది. 3, 4, 5 తరగతుల విద్యార్థులను ఆశ్రమ పాఠశాలలకు తరలించడం వలన స్థానిక మాతృభాషతో తెలుగు నేర్చుకునే పరిస్థితులు లేవు. ఈ బోధన కేవలం ప్రాథమిక పాఠశాల లోనే జరుగుతుంది. ఆశ్రమ పాఠశాలలోనే ఈ భాషలను బోధించే వాలంటీర్లు ఉండరు. టీచర్ల నియామకాలు లేకపోవడంతో, ఆశ్రమ పాఠశాలలో వారి ఆలనా పాలనా చూసే ప్రత్యేక టీచర్లు లేరు. సమగ్ర సర్వే లేకపోవడం, ప్రత్యామ్నాయ పాఠశాలల రద్దు చేయటం, నేటికి గిరి శిఖరాలకు రవాణా, విద్యుత్తు, వైద్య, కమ్యూనికేషన్ సౌకర్యాలు లేకపోవడం, పాలకుల విధానాలతో మాతృభాష విద్యా బోధనపై దాడి మరింత వెనుకబాటుకు దారితీస్తున్నది. ప్రత్యామ్నాయాలు లేకపోలేదు. సంఖ్యతో సంబంధం లేకుండా పాఠశాలలను కొనసాగించటం, గిరిజన స్థానిక భాష, లిపిని రాజ్యాంగబద్ధంగా పరిరక్షించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం, వృత్తి విద్యా కోర్సులను రూపొందించి, వాటికి అనుగుణంగా ఉపాధి కల్పించడం, మాతృభాషా వాలంటీర్లను కొనసాగించటం, ఐఎపి, సబ్‌ప్లాన్ నిధులను చిత్తశుద్ధితో కొనసాగించటం పట్ల పాలకులు దృష్టి పెడితే గిరిజనుల ఆలోచన విద్య వైపు మళ్లుతుంది. ఆ ప్రాంతాలకు గల ప్రత్యేక పరిస్థితులను బట్టి ఎన్ని అవకాశాలు ఉంటే అన్నింటినీ అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిది. కనుకనే భాష, సంస్కృతి, లిపి, విద్య వంటి అంశాల ప్రాధాన్యతను గుర్తించే ప్రతి ఒక్కరు రాజ్యాంగ పరమైన హక్కులకు భంగం కలగకుండా, భంగం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి. ఒకే భాష మాట్లాడే తెగలన్నీ తమ తమ ప్రాంతాలలో ఐక్యతను సాధించాయి. స్వాతంత్ర్య పోరాటంలో సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడాయి. అన్నింటికి మూలమైన చారిత్రక అంశం భాష. అటువంటి గిరిజన మాతృభాషల పరిరక్షణకు రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు అనివార్యం.

# ఆంధ్రులకు అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వం



చంద్రబాబు నాయుడు రాజధాని పేరుతో 33 వేల ఎకరాల భూసమీకరణ చేసి, స్విస్ ఛాలెంజ్ పద్ధతి మొదలగు విధానాలతో కార్పొరేటు పద్ధతులు అవలంభించినప్పటికి బి.జె.పి. ఏమీ మాట్లాడలేదు. తరువాత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం 3 రాజధానుల బిల్లు తెచ్చినప్పుడు బి.జె.పి నిర్దిష్టమైన విధానం అవలంభించలేదు. ఇప్పుడు రాజధాని రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా పాదయాత్రలో పాల్గొని, తిరుపతి సభలో పాల్గొన్నది. రాజధాని విషయంలో బిజెపి మొదటి నుండి రాజకీయ అవకాశవాదంతో వ్యవహరించింది. వ్యవహరిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజించబడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలుగా ఏర్పడ్డాయి. రాష్ట్ర విభజన జరిగి 8 ఏళ్లు గడిచినప్పటికి, ఇప్పటికి విభజన చట్టంలో హామీలు అమలు చేయటంగాని, నాటి ప్రధాని హామీ ఇచ్చిన ప్రత్యేక హోదా ఇవ్వటంగాని....కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేయకుండా 5 కోట్ల మంది ఆంధ్రులకు అన్యాయం చేసింది. నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గత 8 ఏళ్లుగా రాష్ట్ర అభివృద్ధిని నిర్లక్ష్యం చేయటమే కాక, రాజధాని విషయంలో దోబూచులాట వైఖరి చేపట్టి, రాజకీయ స్వార్థానికి పూనుకున్నది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో తలమానికంగా ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించటానికి వేగంగా చర్యలు చేపడుతున్నది. 2014–19 మధ్య అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కేంద్రంతో రాజీపడి ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామన్నా రాజీ పడింది. 5 ఏళ్లపాటు కేంద్రంపై ఒత్తిడి తేలేకపోయినది. 2019లో గెలుపొంది రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విభజన హామీలు, ప్రత్యేక హోదా విషయంలో లోక్‌సభలో 23 మంది సభ్యులు ఉన్నప్పటికి, ఒత్తిడి తేకపోగా, బిజెపి కి కేంద్రంలో పూర్తి మెజారిటీ ఉన్నది. ఏమీ చేయలేకపోతున్నాం అనటం కేంద్రంతో పూర్తిగా రాజీ పడటమే. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ విషయాలపై ఇంత వరకు ఒక అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయటంగాని, ప్రత్యేక హోదా కోసం పని చేస్తున్న ఉద్యమ సంఘాలతో సంప్రదించటంగాని చేయలేదు. బిజెపి కి సన్నిహితమైన జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ పరిస్థితి మరింత విచిత్రం. ఇటీవల ఆయన మంగళగిరి వద్ద గల రాష్ట్ర జనసేన కార్యాలయంలో విశాఖ ఉక్కుపై జరిపిన ఒక రోజు దీక్షలో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేస్తున్న బిజెపి ప్రభుత్వం గురించి ఒక మాట కూడా మాట్లాడలేదు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష పార్టీగా ఉన్న జనసేన రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించటంలో విఫలం చెందాయి. రైతాంగ ఉద్యమ విజయం తర్వాతైనా ఈ 3 పార్టీలు ప్రజల మీద విశ్వాసంతో రాష్ట్ర అభివృద్ధి, ప్రయోజనాలను పరిరక్షించటానికి ఆలోచించకపోవటం ప్రజలను వంచించటమే.

**అమలు జరగని విభజన హామీలు**

ఇటీవల లోక్‌సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో 80 శాతం అమలు చేస్తామని మిగిలిన 20 శాతం అమలు చేయటానికి 2024 వరకు సమయం ఉందని చెప్పుకొచ్చారు. ఇది పూర్తిగా సత్య దూరం. అమలు చేసినవి 20 శాతం కూడా లేవు. విభజన చట్టంలోని ప్రధానమైన అంశాలేవీ అమలు జరగలేదు. విభజన తరువాత 2015–16 ఆర్థిక సంవత్సరం నాటికి రెవెన్యూ లోటును కేంద్రం భర్తీ చేయాలి. లోటును రూ. 16,078 కోట్లుగా అంచనా వేయగా, ఇప్పటికి కేంద్రం కేవలం రూ. 3,900 కోట్లు మాత్రమే ఇచ్చింది. ఈ చట్టం ప్రకారం రాయలసీమలో 4 జిల్లాలు, ఉత్తరాంధ్రలో 3 జిల్లాలు మొత్తం 7 జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా గుర్తించి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి. ఇప్పటికి కేవలం రూ. 1400 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుంది (బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ ప్రకారం రూ. 24 వేల కోట్లు ఇవ్వాలి.) షెడ్యూల్ 9, 10లో ఉన్న 230 సంస్థల ఆస్తులను ఉమ్మడి ఆస్తులుగా గుర్తించి, రెండు రాష్ట్రాలు 58:42 నిష్పత్తిలో పంచుకోవాలి. ఇంతవరకు ఆచరణలో పంపిణీ జరగలేదు.

విభజన చట్టం షెడ్యూల్ 13లో 11 జాతీయ విద్యా సంస్థలను స్థాపించాలని ప్రతిపాదించారు. వీటికి రూ. 12 వేల కోట్లు వ్యయం చేయాలి. కాని ఇప్పటికి కేవలం రూ. 680 కోట్లు ఖర్చు చేశారు. విజయనగరంలో గిరిజన యూనివర్శిటీకి ఇంతవరకు స్థల సేకరణ జరగలేదు. అనంతపురం సెంట్రల్ యూనివర్శిటీలో బోధన సిబ్బందిగాని, వసతులుగాని లేవు. ప్రారంభమైన ఇతర సంస్థలలో ఎక్కువ భాగం అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. 13వ షెడ్యూల్‌లో పేర్కొన్న పరిశ్రమలు, మౌలిక వసతులు ఒక్కటి కూడా ప్రారంభం కాలేదు. దుగ్గరాజపట్నం వద్ద (తరువాత రామాయపట్నం అన్నారు) ఏర్పాటు చేస్తామన్న భారీ నౌకాశ్రయంగానీ, కడపలో ఏర్పాటు చేస్తామన్న సమగ్ర ఉక్కు కర్మాగారం గాని, చెన్నై– విశాఖపట్నం పారిశ్రామిక కారిడార్ గాని, గ్రీన్‌ఫీల్డ్ ముడి చమురు శుద్ధి కర్మాగారం గురించి గానీ, కేంద్రం పట్టించుకోలేదు. విశాఖపట్నంలో ఏర్పాటు చేయవలసిన రైల్వే జోన్ గురించి ఇంతవరకు నిర్దిష్టమైన నిర్ణయం చేయలేదు. మొత్తంగా పరిశీలిస్తే షెడ్యూల్ 13లో చెప్పిన 7 రకాల పరిశ్రమలలో ఒక్కటి కూడా ఇంతవరకు ఏర్పాటుకు నోచుకోలేదు. వాస్తవంగా 13వ షెడ్యూల్ లోని పరిశ్రమలు ఎక్కువ భాగం ప్రభుత్వ రంగంలో స్థాపించబడి, వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టించాలి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఉపాధి అవకాశాలు కల్పించటంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. విభజన హామీలలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం అత్యంత ముఖ్యమైనది. ఈ ప్రాజెక్టును చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా గుర్తించారు. దీని నిర్మాణ వ్యయం పూర్తి బాధ్యత కేంద్రానిదే. 2017 నాటికి సవరించిన అంచనాల ప్రకారం రూ. 55,656 కోట్లు ఆమోదించారు. తరువాత సవరించిన అంచనాల ప్రకారం రూ. 47,617 కోట్లుకు తగ్గించారని చెప్పారు. ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ సాగునీటి కంపోనెంట్ తగ్గించాలని చెప్పింది. ఇప్పుడు కేవలం రూ.20,398 కోట్ల మాత్రమే ఇస్తామని చెబుతున్నారు. పునరావాసానికే రూ. రూ.33 వేల కోట్లు ఖర్చు చేయవలసి ఉండగా, కేంద్రం చేస్తున్న నిర్ణయాల వలన ప్రాజెక్టు భవిష్యత్ ఏ విధంగా ఉండబోతుందో స్పష్టంగా లేదు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ వారు ఈ ప్రాజెక్టు గురించి ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకోవటం ప్రాజెక్టు నిర్మాణానికి దోహదపడే అంశం కాదు. ఇరువురు ఇతర పార్టీలతో కలిసి కేంద్రంపై ఒత్తిడి తేవాలి.

**ప్రత్యేక హోదా మోసం**

2014 ఫిబ్రవరి 20న రాజ్యసభలో నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రత్యేక హోదా ఆంధ్రప్రదేశ్‌కు 5 ఏళ్ల పాటు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నేత అరుణ్‌జైట్లీ నాటి రాజ్యసభ సభ్యుడు వెంకయ్య నాయుడు పదేళ్లపాటు ఉండాలని ప్రతిపాదించారు. 1969లో ప్రణాళికా సంఘం ప్రత్యేక హోదా అనే పథకం ప్రతిపాదించగా...తరువాత కాలంలో 11 రాష్ట్రాలకు ఇచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014లో అధికారం లోకి వచ్చాక ప్రత్యేక హోదా ఇవ్వకుండా గత 8 ఏళ్లుగా అనేక సాకులు చెప్పింది. ప్రణాళికా సంఘం రద్దయిపోయిందని, దాని స్థానంలో ఏర్పడిన నీతి ఆయోగ్ ద్వారా ఇవ్వలేమని చెప్పింది. 14వ ఆర్థిక సంఘం ప్రత్యేక హోదాగల రాష్ట్రాలకు, సాధారణ రాష్ట్రాలకు తేడా లేకుండా చేసిందని చెప్పింది. ప్రత్యేక హోదాగల రాష్ట్రాలకు 2017 నుండి 2027 వరకు ఇవ్వటానికి పారిశ్రామిక రాయితీల కింద కేంద్ర మంత్రివర్గం రూ. 27,415 కోట్లు మంజూరు చేసింది. అయినా ఆంధ్రప్రదేశ్ అధికార ప్రధాన ప్రతిపక్షం రెండూ నోరెత్తలేదు. చంద్రబాబు అధికారంలో ఉండగా ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజి ప్రకటిస్తే ఆయన అదే అద్భుతం అని పేర్కొన్నారు. ఇటీవల నీతి ఆయోగ్ వైస్‌చైర్మన్ రాజీవ్‌కుమార్ బీహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే అంశం పరిశీలనలో ఉందని పేర్కొనటం కేంద్రప్రభుత్వం ద్వంద్వ వైఖరిని స్పష్టంగా తెలియచేస్తుంది. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రంతో రాజీ ధోరణి విడనాడి, ప్రత్యేక హోదా కోసం మిగిలిన పక్షాలతో కలసి ఒత్తిడి తేవాలి.

**రాజధాని విషయంలో నాటకం**

రాజధాని నిర్మాణ విషయంలో బి.జె.పి. ప్రభుత్వం మొదటి నుండి మోసం చేసింది. విభజన చట్టంలో సెక్షన్ 94(3) ప్రకారం రాజ్‌భవన్, హైకోర్టు, సచివాలయం, శాసనసభ, శాసనమండలి మొదలగు వాటి నిర్మాణానికి కేంద్ర ఆర్థిక సహకారం అందించాలి. దీనికి రూ. 42,935 కోట్ల ఖర్చు అవుతుందని అప్పట్లో అంచనా వేశారు. కేంద్రం ఇప్పటి వరకు రాజధాని నిర్మాణానికి కేవలం రూ. 1500 కోట్లు ఇచ్చింది.

చంద్రబాబు నాయుడు రాజధాని పేరుతో 33 వేల ఎకరాల భూసమీకరణ చేసి, స్విస్ ఛాలెంజ్ పద్ధతి మొదలగు విధానాలతో కార్పొరేటు పద్ధతులు అవలంభించినప్పటికి బి.జె.పి. ఏమీ మాట్లాడలేదు. తరువాత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం 3 రాజధానుల బిల్లు తెచ్చినప్పుడు బి.జె.పి నిర్దిష్టమైన విధానం అవలంభించలేదు. ఇప్పుడు రాజధాని రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా పాదయాత్రలో పాల్గొని, తిరుపతి సభలో పాల్గొన్నది. రాజధాని విషయంలో బిజెపి మొదటి నుండి రాజకీయ అవకాశవాదంతో వ్యవహరించింది, వ్యవహరిస్తున్నది.

రాజధాని విషయంలో సిపిఎం నిర్దిష్టమైన, సూత్రబద్ధ మైన వైఖరి తీసుకున్నది. 3 బిల్లులను ప్రవేశపెట్టిన తరువాత కూడా పాలనా రాజధానిగా అమరావతి ఉండాలని స్పష్టం చేసింది. భూములు ఇచ్చిన రైతులకు న్యాయం జరగాలని, రాజధాని ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు, దళితులకు న్యాయం జరగాలని అనేక ఉద్యమాలు నిర్వహించింది. రైతుల పాదయాత్రలో కూడా సిపిఎం కేంద్ర, రాష్ట్ర నాయకత్వం పాల్గొన్నది. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 8 ఏళ్లుగా ముఖ్యంగా రాజధాని విషయంలో సైతం బిజెపి మోసం చేసింది. కాబట్టే బిజెపి పాల్గొన్న తిరుపతి సభలో సిపిఎం పాల్గొనలేదు.

రాజధాని విషయంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం 3 రాజధానుల చట్టాలను రద్దు చేసింది. మళ్లీ కొత్త చట్టం తేకుండా, అమరావతిని పాలనా రాజధానిగా కొనసాగిస్తూ, భూములిచ్చిన రైతాంగానికి, రాజధాని ప్రాంతంలో గ్రామీణ పేదలకు న్యాయం చేయాలి.

**విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ**

విశాఖ ఉక్కు కర్మాగారం బలిదానాలతో, ప్రాణ త్యాగాలతో ఏర్పడింది. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పేరుతో జరిగిన ఉద్యమంలో 32 మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాదిమంది రైతులు తమ భూములు ఇచ్చి నిర్వాసితులయ్యారు. గాజువాక, విశాఖపట్నం పరిసర ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయి. వేలాదిమంది ఉద్యోగులకు, కార్మికులకు ఉపాధి అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా లభించింది. విభజన చట్టంలో హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వ రంగంలో నూతన పరిశ్రమలు స్థాపించకపోగా, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరిస్తామని పెట్టుబడులు ఉపసంహరిస్తామని కేంద్రం ప్రకటించటం దారుణమైన విషయం. గత సంవత్సర కాలంగా విశాఖలో వేలాదిమంది ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించినప్పటికి, కార్యాచరణ చేయకపోవటం సరైనది కాదు. ఇప్పటికైనా ఎ.పి ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్ణయాలు చేయాలి. అన్ని పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకుని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలి.

**రాష్ట్రాల హక్కులు హరించటం**

మోడీప్రభుత్వం గత 8 ఏళ్లుగా సమాఖ్య స్ఫూర్తిని దెబ్బ తీసే విధంగా రాష్ట్రాల హక్కులను హరిస్తున్నది. రాష్ట్రాల ఆర్థిక వనరులలో కోత బెట్టింది. దీని వలన ఆంధ్రప్రదేశ్ కూడా అనేక అధికారాలను, వనరులను కోల్పోయింది.

జి.యస్.టి విధానం పన్నులను కేంద్రీకరణ చేసిన ఫలితంగా ఆంధ్రప్రదేశ్ సుమారు 50 వేల కోట్ల ఆదాయం కోల్పోయింది. ఇటీవల కేంద్రం రద్దు చేసిన మూడు వ్యవసాయ చట్టాలు పూర్తిగా రాజ్యాంగ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమైనవి. రైతాంగ ఆందోళన ఫలితంగానే వీటి రద్దు సాధ్యమైంది. పట్టణ సంస్కరణలు, విద్యుత్ సంస్కరణలు సహకార రంగ సంస్కరణల కోసం కేంద్రం చేసిన చట్టాలు ప్రజలపై భారాలు మోపుతాయి. వీటిని కేంద్రం ఒత్తిడి మేరకు రాష్ట్రాలు అమలు చేస్తే, రాష్ట్రాలు ప్రజా వ్యతిరేకత ఎదుర్కొనవలసి ఉంటుంది. పై అంశాలన్నిటిని పరిశీలిస్తే గత 8 ఏళ్లుగా కేంద్రం లోని బి.జె.పి. ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా అన్యాయం చేయటమే కాక, ప్రజలను మోసం చేసింది. ఈ విధానాలకు వ్యతిరేకంగా, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను పరిరక్షించుకునే విధంగా ఉద్యమించాలి.

## మా కోసమే ...



మా కోసమే.. మా కోసమే
కోయిలమ్మ కచేరీలు
మైనాల ముచ్చట్లు

మా కోసమే.. మా కోసమే
చిలుక పలకరింపులు
గోరింకల అల్లర్లు

మా కోసమే.. మా కోసమే
పిచ్చుకమ్మ కువకువలు
నెమలి నాట్యవిందులు

మా కోసమే మా కోసమే
గువ్వల కేరింతలు
పాలపిట్ట పిలుపులు

మా కోసమే... మా కోసమే
కోడి కొక్కొరోకోలు
బాతు క్వాక్ క్వాక్‌లు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ




ఉండి, డిసెంబర్ 31 (ప్రజాపాలన ప్రతినిధి) : నవ సమాజంలో మహిళల పాత్ర చాలా ఉన్నతమైనదని ఉండి లయిన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్సులు కాగిత మహంకాళి, గాదిరాజు రంగరాజులు అన్నారు. శుక్రవారం ఉండి సీతారామపేటలో మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా మాజీ లయన్స్ క్లబ్ సభ్యుడు రామన్ కామరాజు మహిళలకు ఉచితంగా చీరలు అందించటం అభినందనీయమని అన్నారు. ఉచితంగా అందించిన చీరలు ఖరీదైన, నాణ్యతలో రాజీ పడకుండా మంచివి తీసుకోవటం ఆయన ఉన్నత మనసును చాటుతుందని అన్నారు. లయన్ కన్నెగంటి రూత్ కళ మాట్లాడుతూ తాను సంపాదించుకున్న సొమ్మునుంచి కొంతభాగం కార్మిక మహిళలకు ఖర్చుచేయటం గొప్ప విషయమని ప్రతీఏటా ఇలా పలు కార్యక్రమాలు చేయటం ప్రశంసనీయమని అన్నారు. దాత రామన్ కామరాజు మాట్లాడుతూ కరోనా సమయంలో అందరూ ఇబ్బందులు పడ్డామని మహిళా కార్మికులు జీవనఆధారం కోల్పోయారని కష్టపడి పనిచేసే కార్మికులకోసం ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు కామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో 150మంది మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు.

## నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలి.మాజీ మంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట: నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని టీడీపీ నాయకుడు షేక్ అబ్దుల్ ఖదీర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖధీర్ ప్రత్యేకంగా బెంగుళూరులో 20 కేజీ బాదంపప్పుతో తయారు చేయించిన దండను మాజీ మంత్రి ప్రత్తిపాటికి వేసి అభిమానం చాటుకున్నారు. నూతన సంవత్సర కేక్ కట్ చేసిన ప్రత్తిపాటి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి నూతన సంవత్సరం కొత్త అవకాశాలను కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.కొత్త సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఆశిస్తున్నా" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, షేక్ కరిముల్లా, బండారు పల్లి సత్యనారాయణ, అందెల శౌరి, ఖదీర్ మిత్ర మండలి సభ్యులు రఫీ(ప్లాస్టిక్ట్), ఆదాం, హనీఫ్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## ఇంకొల్లు కుటుంబాన్ని పరామర్శించిన కార్యదర్శి బీద రవిచంద్ర



కావలి డిశంబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి : పట్టణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ కౌన్సిలర్ ఇంకొల్లు మల్లికార్జునరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి ఎటువంటి అవసరం ఉన్నా తెలుగుదేశం పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన మరణం ఆయన కుటుంబానికే కాక తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని తెలిపారు. కుటుంబ కష్టనష్టాలను విచారించి తెలుసుకొని ఎల్లప్పుడు మీ కుటుంబానికి అండగా ఉంటానని వారి కుటుంబ సభ్యులకు బీద రవిచంద్ర ధ్కెర్యం చెప్పారు.

## అవ్వాతాతలకు 2500ఫింఛన్ ..వైకాపా నాయకులు



కావలి డిశంబర్ 31ప్రజాపాలన ప్రతినిధి : నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవ్వా తాతలకు ఇస్తున్న ఫించన్ 2250 రూపాయిల నుంచి 2500 రూపాయిలు పెంచారని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కనమర్ల పూడి వెంకట నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, పందిటి కామరాజులు తెలిపారు. శుక్రవారం వైకాపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆయన చెప్పిన వాటిని తూచా తప్పకుండా అమలు చేస్తు పేద ప్రజల అభిమానం సంపాదించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర గురువారం విలేకరుల సమావేశంలో కావలి పట్టణంలో దొంగ ఓట్లు ఉన్నాయని ఒక్కో వార్డులో 90 ఓట్లు దాకా ఇతర ప్రాంతాల నుంచి వైఎస్ఆర్‌సిపి నాయకులు చేర్చి ఓటర్ల లిస్టు తప్పుల తడకగా మార్చారని విమర్శించడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఓటర్ల లిస్టులో ఏమైనా తప్పులుఉంటే అభ్యంతరాలను మున్సిపల్ కమిషనర్‌కు, ఆర్‌డిఓకు తెలిపి సరిచేసుకోవాలని అవిచేతకాక జగన్‌మోహన్‌రెడ్డి చేసే అభివృద్ధికి భయపడి లేనిపోని అవాకులు, చవాకులు పేలుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుల సత్వర పరిష్కారానికి కృషిచేయాలి



నరసాపురం, డిసెంబరు.3 (ప్రజాపాలన ప్రతినిధి) : యస్.సి ,యస్.టిలకు సత్వరం న్యాయం అందించగలిగే విధంగా అధికారులు పనిచేయాలని చట్టాలపై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ,క్రమం తప్పకుండా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని సబ్ కలెక్టర్ సి విష్ణుచరణ్, శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రివ్యూ మీటింగులో శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజుతో కలసి సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎంతమందికి పరిహారం ఇప్పించామనేది మాత్రమే కాకుండా ఎంతమందికి ఎస్సీ ,ఎస్టీలకు న్యాయం చేయగలిగామని ఆలోచించాలని ఆయన అన్నారు. ప్రతి వారం ఎస్సీ ,ఎస్టీ కేసులు పరిష్కారమయ్యే విధంగా పనిచేయాలని అన్నారు. ప్రతినెల 30వ తేదీన విధిగా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని దీనిపై మండల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశామని అన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు, ఎంపీడీవోలు పాల్గొనడంలేదని తన దృష్టికి వచ్చిందని ఇకమీదట తప్పనిసరిగా సంబంధిత అధికారులు సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో పాల్గొనాలని స్పష్టంచేశారు. ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి అన్నిగ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని పెండింగ్ కేసులు వుంటే వారం, పది రోజులలో కాంపెన్సేషన్ అందజేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. నమోదు అయిన ప్రతికేసుకు ఎఫ్ఐఆర్ ఫైల్ చేయాలని, ఎఫ్ఐఆర్ ఫైల్ చేసిన అన్నికేసులకు చార్జిషీట్లు వేయాలని ఎఫ్ఐఆర్ కాపీని భాదితులకు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలు ఏదైనా సమస్యరీత్యా పోలీస్ స్టేషనుకు వస్తే వారికి గౌరవంగా సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. కేసులు సత్వరం పరిష్కరించేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ ,ఎస్టీ చట్టం గురించి అవగాహన లేకపోవడంవల్ల దాడులు పెరుగుతున్నాయని, ఎస్సీ, ఎస్టీ చట్టంపై గ్రామాలలో అవగాహన కల్పించినట్లయితే దాడులు కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు . వచ్చిన ప్రతి కేసుకు ఎఫ్ఐఆర్ నమోదు చేసేవిధంగా అధికారులు పని చేయడంతో పాటు ఎస్సీ ,ఎస్టీలపై దాడులు చేసినవారికి ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు. ఈసమావేశంలో ఏరిపాలనాధి, కారి యస్.వి.సుబ్రహ్మణ్యం, ఎంపిడిఓ యన్.వి.యస్. ప్రసాద్ యాదవ్, తహసిల్దార్ వి.మల్లికార్జునరెడ్డి, ఏ.యన్. డబ్ల్యు.వోలు కె. బాలుసాధన, ఆర్ వి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు సురేష్, కె ఆర్ సి తశీల్దార్ ఆర్.వి. కృష్ణారావు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మల్లాది విష్ణు నూతన సంవత్సర శుభాకాంక్షలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : కొత్త ఆశలు, ఆకాంక్షలతో 2022వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మల్లాది విష్ణు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరమంతా తనపై చూపిన విశేషమైన ప్రేమాభిమానాలు, ఆదరణకు ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మీ యొక్క ప్రోత్సాహం, సహకారంతో గత రెండున్నరేళ్ల కాలంలో సెంట్రల్ నియోజకవర్గంలో అనితర సాధ్యమైనటువంటి అభివృద్ధిని సాధించినట్లు చెప్పారు. ప్రతి నూతన సంవత్సరం కొత్త అవకాశాలను కల్పిస్తుందని.. వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గత అనుభవాలను నెమరువేసుకుంటూ పొరపాట్లకు తావులేకుండా నూతన ఆలోచనలతో ప్రజలంతా ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప వ్యవధిలోనే అనేక అంశాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవడం గర్వకారణమని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ ఫలాలు అందుతున్నాయని.. ఆయనకు ప్రజల దీవెనలు మెండుగా ఉండాలని కోరారు. కోవిద్ వల్ల 2021 సంవత్సరమంతా చాలా కష్టంగా గడిచిందని.. ఈ కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యాన్ని తీసుకువచ్చే ఏడాది కావాలని అభిలషించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబంలోనూ ఆనందం నింపే సంవత్సరంగా 2022 గుర్తుండిపోవాలని ఆకాంక్షిస్తూ.. ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి: ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం, డిసెంబర్ 31 (ప్రజాపాలన ప్రతినిధి) :నూతన సంవత్సరంలో ప్రతిఒక్కరూ ఆనందంగా ఉండాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ముందుగా నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. గత రెండు సంవత్సరాలుగా కరోనాతో అనేకమంది బంధు,మిత్రులను కోల్పోవడంతోపాటు ఆరోగ్యపరంగా అనేకమంది ఇబ్బందులు పడ్డారని ఈ కొత్త సంవత్సరంలోనైనా ఇటువంటి భయానక విపత్తులు ప్రజల దరిచేరకుండా చూడాలని ఆభగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ముఖ్యంగా రైతులు, మహిళలు, విద్యార్థులతో పాటుగా అన్ని రంగాలవారిని ఆదుకునేదిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కరోనా కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింతగా దెబ్బతిందని అయినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ఒకపక్క సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోపక్క అభివృద్ధి పనులను చేపట్టామని అన్నారు. ఈకొత్త సంవత్సరంలో భీమవరం నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి అహర్నిశలు కృషిచేస్తానని ఆయన తెలిపారు. కొత్త సంవత్సరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెన్షన్ దారులకు మరింత లబ్ధి చేకూర్చేందుకు రూ 2 వేల 250 ఉన్న పెన్షన్ ను నేటినుండి రూ 2 వేల 500 కు పెంచడంతోపాటు అమలు చేయడం కూడా జరుగుతుందని శాసనసభ్యులు తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారాని కృషి చేస్తా : హెూం శాఖ మంత్రి సుచరిత



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి : జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీల పునరుద్ధరణకు కృషి చేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,హెూంశాఖమంత్రి మేకతోటి సుచరిత తెలిపారుశుక్రవారం.ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ గుంటూరుజిల్లా నూతనసంవత్సరక్యాలెండర్ ఆవిష్కరించారు.ఈసందర్భంగాజిల్లా నాయకులకు రాష్ట్రంలో జర్నలిస్టులుఎదుర్కొంటున్నసమస్యలను మంత్రిసుచరిత దృష్టికితీసుకొనివెళ్ళగా కరోనాతో అసువులుబాసిన జర్నలిస్టులకు ప్రభుత్వ ప్రకటించిన 5లక్షల ఎక్సగ్రేషియా,కార్పొరేట్ విద్యాసంస్థలలోవందశాతం పీజురాయితీ,దాడులపైకమీటీలుఏర్పాటుతోపాటుజర్నలిస్టులసమస్యలనువివరించగా,హెూంశాఖ మంత్రిసుచరిత మాట్లాడుతూ జర్నలిస్టులుఎదుర్కొంటున్న సమస్యలనుముఖ్యమంత్రి దృష్టికితీసుకొనివెళ్ళిసత్వరపరిష్కారానికి తనపంతు కృషి చేస్తాన్నారు ఈకార్యక్రమంలో విజయవాడ ప్రెస్ క్లబ్ ఆధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, గుంటూరుజిల్లా ఏపియూడబ్ల్యూజె ఆధ్యక్షులు యన్.యన్.మీరా,గుంటూరుజిల్లా ఎలాక్ట్రానిక్ మీడియాజర్నలిస్ట్సుఅసోసియేషన్ఆధ్యక్షులుకారుమంచిసునీల్ సందీప్,రాష్ట్ర నాయకులు మార్కండేయులు.ఓ,జయమెహన్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు..

## సబ్ రిజిస్టార్ రామ్మోహన్ రావు ని సన్మానించిన పంగులూరు విజయ్ కుమార్



నరసరావుపేట.ప్రజాపాలన :నరసరావుపేట జిల్లా రిజిస్టర్ ఆఫీస్ లో సబ్ రిజిస్టార్ గా ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్న సబ్ రిజిస్టర్ 1, కె రామ్మోహన్ రావు నరసరావుపేట స్టాంపు వెండర్ పంగులూరి విజయ్ కుమార్ సన్మానించారు. డిసెంబర్ 31న పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా రామ్మోహన్ రావు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోనంకి మత్తయ్య ,బొమ్మ జయ రావు, నవ బాబు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.టి.సి. విశ్రాంత ఉద్యోగుల కాలమాని ఆవిష్కరణ: చెరుకూరి సుబ్బారావు



బాపట్ల ప్రజాపాలన బ్యూరో : బాపట్ల ఏ పి ఎస్ ఆర్ టి సి విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశం ఈ రోజు ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నూతన భవనం నందు జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బాపట్ల డిపోమేనేజర్ శ్రీ పెద్దన్నశెట్టి విచ్చేసి, 2022 సంవత్సరపు నూతన కాలమానిని ఆవిష్కరించటం జరిగినది. ఈ సంథర్భంగా శ్రీ పెద్దన్న శెట్టి మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగులు ఉత్సాహంగా పాజిటివ్ దృక్పథంతో ఉండటం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, అలాగే అతి తక్కువ పించన్ తో సామాజిక సేవాకార్యాక్రమాలతో భాగస్వామ్యం అవటం ఎంతో ముదావహం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పెన్షనర్ల సంఘ అధ్యక్ష కార్యదర్శులు, చెరుకూరి సుబ్బారావు, పాపారావు, విశ్రాంత ఆర్.టీ.సి. ఆఫీసర్ రామారావు, ఆర్.టి.సి. విశ్రాంత ఉద్యోగుల సంఘం తరపున రామారావు, సోమయ్య, డానియల్, వల్లంశెట్టి వెంకటేశ్వర్లు, ఆదిశేషు, కోటేశ్వరరావు, అహ్మద్, డి.వెంకటేశ్ ర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 38 వార్డు లో గల మదర్ తెరిసా బ్లైండ్ పాఠశాల లో నూతన సంవత్సర వేడుకలు



కావలి డిశంబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి :కావలి పట్టణం 38వ వార్డులో వున్న మధర్ థెరిస్సా స్కూల్ ఫర్ ది బ్లైండ్ పాఠశాలలో ప్రీ-న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ శుక్రవారం ఘనంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేస "మీకోసం"స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ ఈ పిల్లల కోసం మా సంస్థ తరుపున పాఠశాల వారు అడిగిన విధంగా బోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇక్కడ వున్న పిల్లల్లో దేవుడు అవయవ లోపం ఇచ్చినప్పటికీ వారిలో ప్రత్యేకమైన ప్రతిభ దాగి వుంటుందని దానిని గుర్తించి వారి సామర్థ్యాన్ని సమాజానికి తెలియచేసే బాధ్యత పాఠశాల ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉంటుందని తెలిపారు.పాఠశాల సిబ్బంది పిల్లల పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలకు మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తూ తనను ఆహ్వానించినందుకు పాఠశాల కరస్పాడెంట్ కాశిరెడ్డి మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది టి.సురేష్, ఎ.సాహితి,ఎ. హెలెన్ లిఖిత, ఎ.విన్సెట్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కొండ బిట్రగుంటకు ప్రత్యేక బస్సులు: డిపో మేనేజర్ హరి



కావలి డిశంబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం జనవరి 1వ తేదీ శనివారం నుంచి కావలి, అల్లూరు నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు కావలి డిపో మేనేజర్ కె హరి శుక్రవారం తెలిపారు. కావలి నుండి కొండబిట్రగుంటకు ఉదయం 7గంటలకు, 9గంటలకు, 11గంటలకు, మద్యాహ్నం 1గంటకు, కొండబిట్రగుంటకు బయల దేరుతాయని తెలిపారు. అదే విధంగా అల్లూరు నుంచి కొండ బిట్రగుంటకు ఉదయం 7.15, 9.30, మద్యాహ్నం 12గంటలకు, కొండ బిట్రగుంటకు బయలుదేరుతాయని తెలిపారు.

### తెదేపా నాయకులు మల్లికార్జునరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర



కావలి డిశంబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ కౌన్సిలర్ ఇంకొల్లు మల్లికార్జునరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి ఎటువంటి అవసరం ఉన్నా తెలుగుదేశం పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన మరణం ఆయన కుటుంబానికే కాక తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని తెలిపారు. కుటుంబ కష్టనష్టాలను విచారించి తెలుసుకొని ఎల్లప్పుడు మీ కుటుంబానికి అండగా ఉంటానని వారి కుటుంబ సభ్యులకు బీద రవిచంద్ర ధ్కెర్యం చెప్పారు.

## పొట్ల లీనాకాజియా పుట్టినరోజు నిరాశ్రుల మధ్య జరుపుకోవడం అభినందనీయం: సిపిఐ కార్యదర్శ గూడపాటి



గుడివాడ : పొట్ల లీనాకాజియా జన్మదిన వేడుకలను వృద్దుల మధ్య జరిపి వారికి అన్నదానం చేయడం అభినందనీయ మాని సిపిఐ ఏరియా కర్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అన్నారు. శుక్రవారం పొట్ల అజిత్‌కుమార్ భర్య లీనాకాజియా పుట్టినరోజు సందర్భంగా స్థానిక మందపాడులోని నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ, పలు వృద్ధుల అశ్రమలలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న గూడపాటి మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు అండంబరాం జరుపుకునే ఈ రోజులో నిరాశ్రుల మధ్య జరువుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యాక్రమంలో బేతపూడి బాబీ, పొట్ల సుశీల్‌కుమార్, గూడపాటి తరుణ్, తోట రవి తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలు, పేకాట, గుండాట వంటి ఆటలపై నిషేధం: ఆర్డీవో ఎస్. మల్లిబాబు

కొవ్వూరు ,ప్రజాపాలన ప్రతినిధి : సంక్రాంతి పండుగ సందర్భంగా కొవ్వూరు డివిజన్ వ్యాప్తంగా కోడి పందేల నిర్వహణపై నిషేధం విధించడం జరిగిందని , అదేవిధంగా కోవిడ్ నేపథ్యంలో గుంపులు గుంపులు గా గుమీకూడరాదని ఆర్డీవో ఎస్. మల్లిబాబు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. మల్లిబాబు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సమయంలో కోడి పందాలు, పేకాట, గుండాట వంటి ఆటలపై నిషేధం విధించడం జరిగిందన్నారు. పోలీసులు ఆధ్వర్యంలో ఎవరైతే కోడి పందాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి నిషిద్ధం చేసిన ఆటలు నిర్వహిస్తారో వారిపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. ఫంక్షన్ హాల్స్, తోటలు వంటి ప్రాంతాల్లో కోడి పందాలు నిర్వహిస్తే వాటి యజమానులపై కూడా కేసులు నమోదు చెయ్యడం జరుగుతుందని హెచ్చరించారు. కోవిడ్ పరిస్థితి, ఒమీక్రాన్ వ్యాప్తి హెచ్చరికలు మేరకు, కోవిడ్ మార్గదర్శకాలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కోడి పందేలు నిర్వహణ కి ప్రోత్సహించడం, .నిర్వహించాడం చేస్తే గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని మల్లిబాబు అన్నారు.

## రాక్షస పాలన అంతం చేయాలి



బాపట్ల ప్రజాపాలన బ్యూరో :స్థానిక 8వ (కొత్త 33 )వార్డులో ని బృందావనం లో గౌరవ సభ నిర్వహించి ప్రజాసమస్యలపై 16 అంశాలతో కూడిన కరపత్రాలను ఇంటింటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఓ టి ఎస్ పేరుతో ప్రజలను పేద ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నారని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగేనే ప్రతి ఒక్కరికి ఫ్రీ గానే రిజిస్ట్రేషన్ చేయిస్తామన్నారు.రాబోయే మున్సిపల్ ఎలక్షన్ లో తెలుగుదేశం పార్టీ అన్ని వార్డుల్లో పోటీ చేస్తుందని అన్నారు.వార్డులోని సమస్యలను ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు అని అన్నారు.సమస్య ఎంత చిన్నదైనా, ఎంత పెద్దదైనా మీ అందరికీ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తాతా జయప్రకాశ్ నారాయణ , తానికొండ దయ బాబు , పల్లం సరోజినీ, వడ్లమూడి వెంకటేశ్వర్లు, ఏపూరి భూపతి రావు, కూచిపూడి శ్యామసుందర్, నన్నపనేని సులోచన, బొద్దుకూరి విజయ, పరిశ రమేష్ గౌడ్ , షాక, అబ్రరార్, శేఖర్,హైమావతి కుర్రా దనేంద్ర కుమార్ , తాహిర్ కిరణ్ మస్తాన్ వళి, రాణి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మండలంలోని యాజలి ధాన్యం కొనుగోలు కేంద్రములో సబ్ కలెక్టర్ కుమారి. నిధి మీనా సందర్శన



బాపట్ల (కర్లపాలెం )ప్రజాపాలన బ్యూరో :రైతు భరోసా కేంద్రాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఏర్పాటు చేసిన సంధర్భంగా వనితీరు పరిశీలనకు తెనాలి, సబ్ కలెక్టర్ వచ్చారు. రైతులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనుగోలు కేంద్ర సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధరగా ధాన్యం క్వింటాకు రూ. 1960/- కల్పిస్తోందని, రైతులు ఎఫ్ ఏ క్యూ ధాన్యం నమూనాలను రైతు భరోసా కేంద్రంలో ఇచ్చి నిమ్ముశాతం, వ్యర్థ పదార్థాలు, మట్టి వంటివి పరీక్ష చేయించు కోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు అన్ని సిద్ధంగా ఉన్నాయని తహసీల్దార్ కె.మోహన రావు అన్నారు. రైతులకు ఎఫ్ ఏ క్యూ, ఎమ్ యెస్ పి ల పై అవగాహన కల్పిస్తున్నామని సహాయ వ్యవసాయ సంచాలకులు బాపట్ల, ఎ.లక్ష్మీ అన్నారు. మండలంలో ఇప్పటికీ 159 టన్నుల ధాన్యం కొనుగోలు చేయబడింది అని, రైతులు బాగా ఆరిన ధాన్యాన్ని తీసుకురావాలని మండల వ్యవసాయ అధికారి కె.అరవింద కుమార్ అన్నారు. నూతన ప్రభుత్వ విధానంతో రైతులకు తమ ధాన్యానికి మంచి ధర అందుతున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోక్యూర్మెంట్ సపోర్టింగ్ ఏజెన్సీ యాజలి ఎఫ్ పి ఓ డైరెక్టర్ లక్ష్మీ నరసింహ, గ్రామ వ్యవసాయ సహాయకులు తోట గోపి కృష్ణ, తనిఖీ అధికారుల బృందం, విఆర్వో, గ్రామ సర్పంచ్ భాను ప్రసాద్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఓటీఎస్ ఒక బూటకం: మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు




చిలకలూరిపేట: మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి నూతన సంవత్సరం కొత్త అవకాశాలను కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఆశిస్తున్నా'' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ, ఒక రూపాయి కట్టకుండానే 40 లక్షల మందికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను తెలుగుదేశం ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. అరాచక పాలనా ఇయర్ గా 2021 గుర్తు ఉంటుందని, ఓటీఎస్ పేరుతో బలవంతపు వసూళ్లకు ప్రభుత్వం పాల్పడుతు ప్రజలను దోపిడీ చేస్తున్నారు. ఇది పూర్తిగా మోసపురితమైన విధానం. రాష్ట్రంలో ఓటీఎస్ కట్టావలసిన వారు 40 లక్షల మంది ఉన్నారని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లెక్కలు చెపుతుందని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏదైతే ఓటీఎస్ పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 10 వేలు, 15 వేలు, 20వేల రూపాయలను చెల్లిస్తే పట్టాలు ఇస్తామని, 40 లక్షల మంది దగ్గర వసూలు చేయాలని చూస్తున్నారో? వారు ఎవరు కూడా ఒక రూపాయి కట్టకుండానే.40 లక్షల మందికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను తెలుగుదేశం ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. జగన్ పాలనలో రైతులు పూర్తిగా అప్పులపాలయ్యారని, పార్టీలకు అతీతంగా రైతుల వద్ద ధాన్యం కొనడం లేదని, అంతా అయిపోయాక నష్టం అంచనాకు కమిటీలు వేస్తారని, వైసీపీ ప్రభుత్వం ఈ స్థాయిలో తెలుగు సినిమా ఇండస్ట్రీని ఇబ్బందులు పెడుతుంటే ఇండస్ట్రీలో ఉన్న హీరోలు ఒక్కరైనా ఎందుకు స్పందించడం లేదని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా ఆధారిస్తేనే మీరు హీరోలు అయ్యారని ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని అవసరం ఉందన్నారు పక్కనే ఉన్న కర్ణాటక, తమిళనాడు సినిమా వాళ్ళను చూసి తెలుగు ఇండస్ట్రీ వాళ్ళు నేర్చుకోండి అన్నారు. వైసీపీ ప్రభుత్వం వద్దని ఆ పార్టీ కార్యకర్తలే బహిరంగంగా అనుకునే పరిస్థితికి పాలన వచ్చిందని బూతులు తిట్టడానికి మాత్ర %శీ% మంత్రులు ముందుంటారని. సమస్యలు పరిష్కారం చూపండి అంటే ఒక్క మంత్రి కనపడరని,వైసీపీ అంతర్గత పోరుతోనే నాశనం అవ్వబోతుం దని, గెలిచిన సర్పంచ్ లకు జీతాలు కూడా ఇవ్వడం లేదని. ఉద్యోగుల కు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మూడు ఏళ్ళు అయిన నెం ్వేర్చకుండా, చర్చల పేరుతో కాల యాపన చేస్తూ మోసం చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట టిడిపి ఇన్చార్జి చదలవాడ అరవింద్ బాబు తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారణే ప్రామాణికంగా పనిచేస్తున్న రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ.

నరసరావుపేట. ప్రజాపాలన :దేశవ్యాప్తంగా ఒక సంవత్సర కాలం లో రోడ్డు ప్రమాదంలో ఒక లక్ష యాభై వేల మంది చనిపోవడం సుమారు రెండు లక్షల మంది గాయపడటం జరుగుతున్న తరుణంలో రోడ్డు ప్రమాదాలు నివారణే ప్రామాణికంగా తీసుకున్న ఒక మహిళ 2014లో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ ప్రారంభించి నూతన రాష్ట్రంలో అనేక రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమాలు అటు డ్రైవర్లకు ఇటు విద్యార్థులకు నిరంతరం నిర్వహించే సంస్థ రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ అని పేర్కొనటము లో అతిశయోక్తి లేదు.గత ఆరు సంవత్సరాలు గా నిర్వహించే కార్యక్రమాలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పేర్ని వెంకట రామయ్య చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ అందుకున్నారు.ఈ యొక్క యన్ జి. ఓ 2014 నుండి కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖకు నిరంతరం మెయిల్స్ ద్వారా అనే సూచనలు సలహాలు చేయడం జరుగుతుంది,ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు లో రోడ్డు భద్రతా బిల్లు పెట్టిన సమయంలో రవాణా శాఖ ఉద్యోగులు బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపిన సందర్భంలో బిల్లు కు మద్దత్తు గా ప్రజల్లో అవగాహన కలిపించిన రాష్ట్రంలో ఏకైక యన్ .జి. ఓ, అంతే కాకుండా దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వుండే జిల్లా రహదారి భద్రతా కమీటీకి పార్లమెంటు సభ్యుడు చైర్మన్ గా నియమించాలి అనే సూచన చేసిన యన్.జి. ఓ సంస్థ ఇదే, దీనిపై మినిస్టరీ ఆఫ్ రోడ్డు ట్రన్స్పోర్ట్ మరియూ హైవే శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మరి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా దీనిపై జి. ఓ జారీ చేశారు.ఈ రాష్ట్రంలో రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించే రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. కె. దుర్గ పద్మజ తాను నిర్వహించే సంస్థ గురించి మాట్లాడుతూ రాష్ట్రం విడిపోపోయిన తరువాత రోడ్డు భద్రత పై అవగాహన కలిపించే యన్. జి. ఓ సంస్థలు తెలంగాణ రాష్ట్రంకె పరిమితముఐన తరుణంలో, ఈ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల్లో కాలు, చెయ్యి కోల్పోయిన వారికి ఆర్టిఫిషల్ అవయవాలు ఏర్పాటు చేసే సంస్థలు కూడా ఉన్నాయి అని పేర్కొంటూ, రోడ్డు ప్రమాదాలు నివారణే ప్రామాణికంగా తీసుకుని రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ని స్థాపించటం జరిగింది అని అన్నారు. మాయొక్క యన్. జి. ఓ సంస్థ రోడ్డు ప్రమాదాలకు మూలం డ్రైవర్లకు సరియైన శిక్షణ లేకపోవడంతోనే అని గుర్తించి యమ్. యస్. యమ్. ఈ యూనిట్లు ద్వారా తక్కువ డి. పీ. ఆర్. తోనే రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ మరియూ రీసెర్చ్ కేంద్రాలు ఏర్పాటు దిశగా ఆలోచనలు చేస్తున్నాము అని పేర్కొన్నారు.మా యొక్క యన్. జి. ఓ అన్ని జిల్లాల్లో ప్రాంతీయ కమిటీలు ఉన్నాయి అని ఈ యొక్క కమిటీ లద్వారానే గుడ్ స్మార్తయిన్ పై విస్తృతంగా ప్రచారం జరుగుతున్నది అని పేర్కొన్నారు.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పేర్ని వెంకట రామయ్య కూడా ఈ గుడ్ స్మార్తయిన్ పై యన్. జి. ఓ లు అవగాహన కలిపించాలి అని పేర్కొన్నారు అని తెలిపారు.రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ స్వచ్ఛంద ముగా నిర్వహించే సేవా కార్యక్రమాలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా ఫేసుబుక్ ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ లో పోస్టు చేయడం జరుగుతుంది.దేశవిదేశాల నుండి డోనేషషన్ ద్వారానే కోట్ల రూపాయలు కూడబెట్టుకునే యన్. జి. ఓ సంస్థలు ఉన్న తరుణంలో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనుండి ఎటువంటి ఆర్థిక ప్రోత్సాహం లేకుండా కేవలం సభ్యులు ద్వారానే ఆర్థిక వనరులు సమకూర్చుకుని ఈ సమాజంలో రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించే ఏకైక రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ అభినందనీయం. మరియూ రాష్ట్రానికి గర్వకారణం గా పేర్కొనవచ్చు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు మహిళలను వారివారి రంగాల్లో ప్రోత్సాహం ఇస్తున్న తరుణంలో రోడ్డు సేఫ్టీ అంశంలో ఆర్. కె. దుర్గ పద్మజ రాష్ట్ర వ్యాప్తంగా తమ రీజినల్ కమీటీ ల ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించే రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ కి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది.




## ఉద్యోగ విరమణ పొందుచున్న ఎస్ఐ మరియు ఏ ఎస్ ఐ లను ఘనంగా సత్కరించిన గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్ని ఐపీఎస్



గుంటూరు. ప్రజాపాలన : గుంటూరు రూరల్ జిల్లా పరిధిలోని పోలీస్ స్టేషన్లలో వివిధ హోదాలలో సమర్థవంతముగా విధులు నిర్వర్తించి నేడు అనగా ది.31.12.2021 తేదీన ఉద్యోగ విరమణ పొందుచున్న SI 1252 . వేణుగోపాల్, నరసరావుపేట ట్రాఫిక్ PS ,ని మరియు ASI 879 . మల్లికార్జున రావు, DCRB ని పూలమాలలు మరియు దుశ్శాలువాలతో ఘనముగా సత్కరించి, పోలీస్ శాఖలో అంకిత భావముతో సేవలందించి నేడు ఉద్యోగ విరమణ పొందుచున్న మీకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ఎస్పీ తెలిపారు.రూరల్ జిల్లా పోలీస్ శాఖలో భాగవై ఇన్ని సంవత్సరాలు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించి,మీ జ్ఞానాన్ని,అనుభవాన్ని మాతో కలని పంచుకున్నందుకు మీకు ధన్యవాదములు అని తెలిపారు. ప్రతి ఉద్యోగికి తన వృత్తి జీవితములో ఎదురయ్యే ముఖ్యమైన ఘట్టం మరియు తన వృత్తి జీవితము నుండి విశ్రాంతి తీసుకుని తద్వారా తన కుటుంబముతో సంతోషముగా గడపడానికి లభించే గొప్ప అవకాశం ఈ ఉద్యోగ విరమణ.కావున మీరు మీ శేష జీవితాన్ని మీ కుటుంబముతో సంతోషముగా,ఆయురారోగ్యాలతో గడపాలని ఆ దేవుణ్ణి ప్రార్ధిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమములో రూరల్ జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) రిశాంత్ రెడ్డి ఐపీఎస్ మరియు గుంటూరు జిల్లా పోలీస్ ఆసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యాలరావు పాల్గొన్నారు.



## నిరంతర సమాజ సేవలో రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల



బాపట్ల ప్రజాపాలన బ్యూరో : బాపట్ల రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అంకిత సేవలకు అభినందన కార్యక్రమము మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో బాపట్ల రెడ్ క్రాస్ అధ్యక్షుడు శ్రీ చరణ్ తహసీల్దార్ నిర్దేశంలో, అంకిత భావం తో సేవలందించిన రెడ్ క్రాస్ పదాధికారులకు , ఆరోగ్య కార్యకర్తలకు ఆత్మీయ సత్కార మందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ భాను ప్రతాప్, తహసీల్దార్ శ్రీచరణ్, ఎంపిడివో ఎ రాధాకృష్ణ సిపిడివో బి శైలజ ,పి పి యూనిట్. ఏరియా వైద్యశాల డాక్టర్ భాస్కరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాలి



పర్చూరు(ఒంగోలు) : కొత్త ఏడాది 2022 లో ప్రజలందరి ఆకాంక్షలు నెరవేరాలని, ప్రజల్లో చైతన్యం పెరగాలని, రాష్ట్ర అభివృద్ధికి బాటలు పడాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. కొత్త ఏడాదిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, అధికారులు, ప్రజాప్రతినిధులకు, ప్రకాశం జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2022వ సంవత్సరం ప్రజలందరికీ భోగభాగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. 2020- 21 సంవత్సరాలలో కరోనా కల్లోలంతో ఇబ్బందులు ఎదురయ్యాయని, 2022 సంవత్సరం అంతా మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో తులతూగాలన్నారు. నూతన సంవత్సర వేడుకలు ప్రతి ఒక్కరూ కరోనా నిబంధనలు పాటించాలన్నారు. మాస్కులు ధరించాలని,సామాజిక దూరం పాటించాలన్నారు. చేతులను తరచూ శుభ్రం చేసుకోవాలన్నారు.

## దివ్యాంగులకు చేయూత నందించటం అభినందనీయం



చీరాల(ఒంగోలు) : మానసిక శారీరక దివ్యాంగులకు చైతన్య అందించేందుకు, దాతలు ముందుకు ంావడం అభినందనీయమని, చైతన్య మనోవికాస కేంద్రం నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.వి ఆర్ ఎస్ అండ్ వై ఆర్ ఎన్ కళాశాల కమిటీ సభ్యులు ఘంటా అనిల్ కుమార్, ప్యానెల్ లీగల్ వాలంటీర్ కృష్ణ సంయుక్తంగా, శ్రీ చైతన్య మనో వికాస కేంద్రం, శ్రీ చైతన్య మానసిక రోగుల పునరావాస కేంద్రానికి, శుక్రవారం నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్రం డైరెక్టర్ వెంకన్న బాబు మాట్లాడుతూ మానసిక, శారీరక దివ్యాంగులకు చేయూత అందించేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఘంటా అనిల్ కుమార్ చేస్తున్న సామాజిక సేవలు స్పూర్తి దాయకమని, ఆయన సామాజిక సేవా దృక్పధాన్ని ప్రశంసించారు. దివ్యాంగులకు చేయూతను అందించేందుకు దాతలు బియ్యం, కందిపప్పు, నూనె అందజేశారన్నారు. దాత అనిల్ కుమార్ మాట్లాడుతూ, తన తండ్రి భాస్కరరావు జ్ఞాపకార్థం 2015 వ సంవత్సరం నుంచి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదే స్పూర్తితో నూతన సంవత్సరంలో కూడా, మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య మనో వికాస కేంద్రం డైరెక్టర్ వెంకన్న బాబు,ప్రిన్సిపాల్ మాధురి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధునిక భారతంలో ఆది సరస్వతి.. సావిత్రీ భాయ్ ఫూలే



సావిత్రీ భాయ్ ఫూలే గారు 1831 జనవరి 3న మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో గల నయాగావ్ అనే ఊరిలో ఒక రైతు కుటుంబం లో పుట్టింది. చిన్నతనం నుండే ఎంతో చురుకుతనం తో స్నేహితులతో ఆడేది, అల్లరితో అందరినీ ఆడించేది. ధైర్యంలో మెండు, పట్టుదలలో జగమొండి. మొట్టమొదటి తొలితరం మహిళా ఉద్యమకారిని,ఉపాధ్యాయురాలు. మనమంతా, చరిత్ర లో మిగిలిపోయిన వారి జీవితాన్ని, వారి జయంతి రోజు లేదా వర్ధంతి రోజు తెలుసుకునే ప్రయత్నం చేస్తాం. అలా తెలుసుకోవడంతో విజ్ఞానం, వివేకం, మరియు వినోదం కూడా పొందుతాం. చరిత్రలో నిలిచిన వ్యక్తి జీవితం నుండి ఎన్నో చమత్కారాలు, వారందుకున్న సత్కారాలు, ఎదురుకున్న చీత్కారాలు నేటి సమాజానికి ఎన్నో పాఠాలు నేర్పుతాయి. వారి గురించి తెలుసుకుని, వారిని స్మరిస్తే లాభం లేదు, వారిని ఆచరిస్తేనే అందులో అర్థం ఉంది. అలాంటి ఎందరో ఉత్తమ యోధుల జాబితాలో సావిత్రీ భాయ్ ఫూలే ముందు వరుసలో ఉంటారు. సంసార జీవితం నుండి, సామాజిక సేవ వరకు అన్నింటిలోను ఆమె ఈ అందరికీ ఆదర్శం. 1840 లో 13 సంవత్సరాల జ్యోతిరావు గోవిందరావు ఫూలే తో 9 యేళ్ళ సావిత్రీ భాయ్ పెళ్లి జరిగింది. ఆధునిక భారతంలో ఆయన ప్రథమ సామాజిక తత్వవేత్త. ఇద్దరూ మాలీ కులంలో రైతు కుటుబానికి చెందిన వ్యక్తులే. జ్యోతిరావు ఫూలే బ్రిటిష్ మిషనరీ స్కూల్లో చదవడం వలన ఆధునికత, వివేకం, సామాజిక దృక్పథం అన్నీ కలిగి ఉన్నాడు సమాజంలో సగమున్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం కూడా అభివృద్ధి చెందదని , దానికి బాలికలకు కూడా విద్య అందించడమే మార్గమని సమాజంలో ప్రచారం చేయడం మొదలు పెట్టాడు. మార్పు ఎదుటివారి నుండి ఆశించడం కంటే మన నుండే వస్తే బాగుంటుందని అప్పటికే నిరక్షరాస్యురాలైన భార్య సావిత్రీ భాయ్ ఫూలే కు మొదట చదువు నేర్పించాలనుకున్నాడు. వారిద్దరి మొదటి రాత్రి రోజే , జ్యోతిరావు ఫూలే తన భార్యకు మొదటి గురువుగా మారి, మొట్టమొదట అక్షరాలు దిద్దించాడు. అప్పటి కాలంలో చదువంటే తీవ్ర వ్యతిరేకత ఉన్న పరిస్థితులలో సావిత్రిబాయి చదవడానికి భయపడింది. కానీ భర్త ప్రోత్సాహంతో ఆ సమస్యని సవాలుగా తీసుకుని మరీ చదువు సాగించింది. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీలు చదువుకుంటే చెవుల్లో సీసం పోసే పరిస్థితులు కూడా ఉన్నాయి. శూద్రులు చదివితే పాపమని, మరియు స్త్రీలు కేవలం ఇల్లు, వంట, సంతానానికి మత్రమే పరిమితమని ఉన్నత, అగ్రవర్ణ కులాల వారు ప్రతికూల వాదన చేశారు. కానీ ఎన్ని ప్రతికూలాలున్నా ప్రగతికి మార్గం అందరికీ విద్య అందడమే అని ఆయన నమ్మాడు. దేశమనే దేహానికి శూద్రులు ప్రాణమని అంటారు ఫూలే దంపతులు. అలా ఊరిలో ఉన్న వాడ వాడకి , గడపగడప కి వెళ్లి చివరికి డబ్బులు కూడా ఇచ్చి వారిని పాఠశాలకు రమ్మని అడిగిమరీ చదువు చెప్పారు. బాలికల కోసం తొలిసారిగా 1848లో పూణె లోపాఠశాలను స్థాపించారు. అందులో చదువు చెప్పడానికి ఎవరూ సహకరించక పోవడం తో సావిత్రీ భాయ్ తానే చదువు నేర్చుకుని తన స్నేహితురాలైన ఫాతిమా షేక్ కి కూడా నేర్పి వారే పాఠశాలలో అందదరికీ విద్యను బోధిస్తూ ఉండేవారు. పాఠశాలకు వెళ్ళే సమయంలో ఆమెపై బురదలు, మట్టి, పేడ చల్లి,అసభ్యకరమైన మాటలతో తిట్టి పోసేవారు. అయినా అవన్నీ తుడుచుకుని బడికి వెళ్లి చదువు చెప్పింది. రోజూ తనవెంట ఇంకో చీర కూడా సంచిలో తీసుకుని పోయేది. కట్టుకున్న చీరపై మట్టి పేడతో మలినమైతే ఇంకో చీర మార్చుకుని పిల్లలకు పాఠాలు చెప్పి తిరిగి వచ్చేది. అంత ఓపికతో, ఎంతో ధైర్యంతో ముందుకు నడిచింది. 1849 లో ఊరిలో ఉన్న అగ్రకులాల వారు వారిద్దరిని ఇంట్లో నుండి వెళ్ళగొట్టేలా చేశారు. అప్పటి నుండి వారు మహార్ వాడలో ఊరి చివర ఉండి కూడా వారియొక్క సంస్కరణలను ఆపలేదు. వాయోజనులుకి కూడా చదువు అవసరమని రాత్రి పూట బడిని స్థాపించారు. బ్రాహ్మణ కులంలో మహిళలకు సతీసహగమనం తప్పకుండా వారి ఆచారాల లో ఉండేది. దాన్ని వారు అడ్డుకున్నారు. అవి ఆగాలంటే ముందు బ్రాహ్మణ స్త్రీలకు చదువు నేర్పించాలని సావిత్రిబాయి ఫూలే వారిని కూడా తమ పాఠశాలకు తీసుకుని పోయి విద్యను బోధించింది. దానికి ఉన్నతాగ్రవర్నాల ప్రజలు మరింత మండిపడ్డారు. ఆమె చేసే ప్రతీ పనికి అడ్డుగడ వేస్తూనే ఉన్నారు కానీ ఏ మాత్రం తనపనిలో తాను తప్పుకోలేదు. 1852లో మానవహక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్యపరచాడానికి మహిళా సేవామండల్ అనే మహిళా సంఘాన్ని స్థాపించింది తాను. అప్పటి బ్రిటీషు ప్రభుత్వం తన సేవకు గాను ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డును అందించింది.ప్రతీ పనిలోనూ తనకు భర్తే ఆదర్శం. జ్యోతిరావు ఫూలే మహారాష్ట్రలో గొప్ప రచయిత (గులంగిరి-1873,తృతీయరత్న, ఛత్రపతి శివాజీ, బ్రహ్మ పంతోజి, సార్వజనీక్ సత్యాధర్మక్ పుస్తక్, ఇషార మొ.నవి), సావిత్రిబాయి ఫూలే కూడా మంచి కవయిత్రి,కావ్యఫూలే అనే కవితా సంపుటిని ఆమె రచించారు. 1868 లో ఇద్దరూ కలిసి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1873 లో తన భర్తతో కలిసి సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి,బాల్యవివాహాలు, మూఢనమ్మకాల నిర్మూలన, సతీసహగమనం రూపుమాపడం, వితంతు పునర్వివాహం కోసం శ్రమించారు. వీరిద్దరూ దయానంద సరస్వతి (ఆర్య సమాజ్-1875) గారితో కలిసి సనాతన ధర్మంలో కులాలు లేవు కేవలం వర్ణాలు మత్రమే ఉన్నాయని, దేవుడు నిరాకారుడని ప్రచారం చేశారు. సావిత్రీబాయి పూణె లోని 34 స్కూళ్లలో మహార్లకు (మాల), చమార్లకు (మాదిగ) విద్యను బోధించేది. ఇంత సుదీర్ఘ పోరాటాలు, సంస్కరణలు తర్వాత 1890 నవంబర్ 28 న జ్యోతిభాయి ఫూలే మరణించారు. అప్పుడు సావిత్రీ పూర్తిగా కృంగిపోయింది. తన భర్త ఫూలే చితికి తానే నిప్పంటించింది. ఇది భారత చరిత్రలోనే భార్య నిప్పు పెట్టడం మొదటి సంఘటన. భర్త మరణం తర్వాత దారి చూపే వేలు కరువయ్యింది. అయినా తనని తను కుదుట పరుచుకొని భర్త మొదలు పెట్టిన పనులు తాను స్వయంగా పూర్తి చేసింది. 1891 లో ఆమె పావన కాశీసుబోధ్ రత్నాకర్ అనే మరో కావ్యాన్ని రాశారు. అప్పటి సమయంలో ప్లేగు వ్యాధి చాలా తీవ్రంగా వ్యాపించింది. తన దత్త పుత్రుడు యశ్వంత్ మరియు సావిత్రీ భాయ్ ప్లేగు వ్యాధితో బాధపడుతున్న వారికి సేవలు చేస్తూ చికిత్స చేశారు. అంటరాని వారిని ఎవరూ అసలే పట్టించుకోలేదు కానీ సావిత్రీ భాయ్ అందరినీ సమానంగా భావించి చాలా కాలం అలా సేవ చేసుకుంటూనే గడిపారు. ఒకరోజు రోడ్డు నడి మధ్యలో ఒక నిమ్న కులానికి చెందిన బాలుడు ప్లేగు వ్యాధితో బాధపడుతూ కొట్టుమిట్టాడుతున్నాడు. ఎవరూ దగ్గరకు తీసుకుని చికిత్స అందించలేక పోతున్నారు. చివరికి కన్నవారు కూడా వెనకడుగు వేశారు. ఒకవేళ ముట్టుకుంటే వారికి కూడా ఆ వ్యాధి సోకి ఇంట్లో ఉన్న మిగతా వారికి అంటుతుందేమో అని భయపడ్డారు. అప్పుడు 60 సంవత్సరాలు నిండిన సావిత్రిబాయి ఫూలే ఆ పిల్లాడిని ఎత్తుకుని డాక్టర్ అయిన తన కొడుకు యశ్వంత్ దగ్గరకి తీసుకొని పోయి చికిత్స చేయించింది. ఆ పిల్లవాడు బతికాడు కానీ అదే ప్లేగు వ్యాధి సోకి ఆమె చివరికి 1897 మార్చి 10 న మరణించింది. చదువుచెప్పడం, సేవచేయడం, అన్నిఅవమానాలుభరించడం మత్రమే కాదు ఆకరికి ప్రాణత్యాగంకు కూడావెనకడుగు వేయలేదు.ఫూలే దంపతులు వీరి జీవిత కాలంలో 52 పాఠశాలలను ప్రారంభించారు. వారికి సంతానంలేకున్నా వారు చేసిన సంస్కరణలతో లబ్ది పొందుతున్న నేటి సమాజంలోని ప్రజలంతా వారి పిల్లలే. ఇంత చేసినా ఆమె గురించి మహారాష్ట్ర ప్రజలకు తప్పా పొరుగు రాష్ట్రం వారికి ఎక్కువగా తెలియదు. ఆమె గురించి తెలిసిన ఏ ఒక్కరూ ఆమెను కొనియాడ కుండ ఉండలేరు. 1998 లో భారత ప్రభుత్వం సావిత్రీ భాయ్ గారి జ్ఞాపకార్థం తపాలా స్టాంపు ను విడుదల చేసింది. 2014 లో ఆగస్ట్ 9 న పూణె విశ్వ విద్యాలయానికి ఆమె పేరు పెట్టారు ( సావిత్రీ భాయ్ ఫులే యూనివర్సిటీ)మార్పు రావాలంటే, మంచి కావాలంటే ఎన్నో ఇబ్బందులు, చీదరింపులు, చీపురు దెబ్బలు పడాల్సిందే. చరిత్రను తిరగేస్తే ఏ మార్పు ఊరికే రాలేదు. దాని వెనక కనబడని కన్నీరు, వినబడని వీరగాథలు ఎన్నో. సావిత్రీభాయి జీవితం ప్రతి ఆడపిల్లకి ఒక దిక్సూచి. ఆమె అణుకువ,ఆమెకున్న ఓపిక, భర్తంటే ప్రేమా గౌరవం, పెద్దలంటే గౌరవం, పనిపట్ల పట్టుదల, ప్రతీ పనిలో ఎదుగుదల ఇవ్వన్నీ ఆమెకున్న ఆభరణాలు. జ్యోతి రావు ఫూలే గారు కూడా ఆడా మగ అన్న తేడా లేకుండా అభివృద్ధి మత్రమే కోరుకున్నారు. తన ఇల్లాలుకే మొదట గురువయ్యి, ఎన్నో సంస్కరణలకు ఆది గురువయ్యాడు. అంబేద్కర్ గారికి కూడా ఆయన గురువయ్యారు. వారిద్దరిలా ఉంటే ఏ కుటుంబంలో ఏ చింతా ఉండదు, అన్ని కుటుంబాలు బాగుంటే సమాజంలో ఏ సమస్యా ఉండదు. అందుకే మహాత్ముల జయంతి సందర్భంగా వారిని స్మరించడం మాత్రమే వారిలో ఉండే కొన్ని గుణాలైన ఆచరించడం ఆరింభిస్తే అభివృద్ధి అసాధ్యం కాదు.

**మామిడిపల్లి ఇంద్రాణి**



## బాలయ్య కోసం...
# వైసీపీ వర్కౌట

అనంతపురం, డిసెంబర్ 31, :హిందూపురం?తెలుగుదేశం పార్టీ కంచుకోట అనే సంగతి తెలిసిందే. ఇక్కడ టీడీపీ ఇంతవరకు ఓడిపోలేదు. 1983 నుంచి 2019 వరకు వరుసగా గెలుస్తూనే ఉంది. పైగా హిందూపురం అంటే నందమూరి ఫ్యామిలీ అడ్డా?గతంలో ఇక్కడ ఎన్టీఆర్ సత్తా చాటగా, ఆ తర్వాత హరికృష్ణ, ఇప్పుడు బాలకృష్ణ దూసుకెళుతున్నారు. గత రెండు పర్యాయాల నుంచి బాలయ్య హిందూపురంలో సత్తా చాటుతున్న విషయం తెలిసిందే.అయితే ఇక్కడ బాలయ్యకు చెక్ పెట్టాలని అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి వైసీపీ ప్రయత్నిస్తూనే ఉంది. వైసీపీ అధికారంలోకి వచ్చాక కుప్పం స్థానంపై ఫోకస్ పెట్టి అక్కడ చంద్రబాబుకు ఏ విధంగా చెక్ పెట్టడానికి చూస్తున్నారో తెలిసిందే. అలాగే హిందూపురంపై ఫోకస్ చేసి బాలయ్యకు చెక్ పెట్టాలని చూస్తున్నారు. ఈ క్రమంలోనే వైసీపీ నేతలు అనేక రకాల స్కెచ్‌లతో బాలయ్యని ఓడించాలని చూస్తున్నారు. ఎలాగో అధికారంలో ఉండటంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ సత్తా చాటింది. దీంతో బాలయ్య పని అయిపోయిందనుకుంటే పొరపాటే..ఎందుకంటే అధికారంలో ఉన్నారు కాబట్టి వైసీపీ లోకల్ ఎన్నికల్లో గెలిచింది. సాధారణ ఎన్నికలోచ్చేసరికి పరిస్తితి మారిపోతుంది. ఇక్కడ బాలయ్యని దాటి వేరే నాయకులని గెలిపించడం కష్టం. అందుకే బాలయ్యని నెగిటివ్ చేసేందుకు వైసీపీ గట్టి ప్రయత్నాలే చేస్తుంది. ప్రతి ఇష్యూలోనూ వైసీపీ నేతలు బాలయ్య ఇంటిని ముట్టడిస్తున్నారు. తాజాగా ఒక డంపింగ్ యార్డు విషయంలో వైసీపీ నేతలు, బాలయ్య ముందు హడావిడి చేశారు. అధికారంలో ఉన్నది వైసీపీ..సమస్యని పరిష్కరించాల్సింది వైసీపీ?అయినా సరే వారు బాలయ్యని టార్గెట్ చేశారు.అదే సమయంలో టీడీపీ నేతలు సైతం బాలయ్య ఇంటికొచ్చి వైసీపీ నాయకులని అడ్డుకున్నారు. దీంతో వైసీపీ నేతల హడావిడి విఫలమైంది. అంటే ఏదొక విధంగా బాలయ్యపై నెగిటివ్ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని, కానీ అది సాధ్యపడదని హిందూపురం బరిలో బాలయ్యని ఓడించడం వైసీపీకి సాధ్యం కాదని టీడీపీ శ్రేణులు కౌంటర్లు ఇస్తున్నాయి.

# వాయిస్ తోనే పెరుగుతున్న సోము



రాజమండ్రి, డిసెంబర్ 31,:ఒక సభ పెట్టారు. సక్సెస్ అని సంబరాలు చేసుకుంటున్నారు. వైసీపీని ఓడించినట్లేనని భ్రమల్లో ఉన్నారు. ఇంతకీ బీజేపీ నేతలు ఏం సాధించినట్లు? విజయవాడలో సభ నిజంగా సక్సెస్ అయిందా? రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలను సమీకరించి సభ విజయవంతం అయిందని చెప్పుకోవడం సబబేనా? ఈ సభకు ప్రజామోదం ఉందా? ఈ నాయకులను ప్రజలు అసలు పట్టించుకుంటున్నారా? అంటే లేదు అని ఖచ్చితంగా చెప్పవచ్చు. బీజేపీ నేతలకు మంచి వాగ్దాటి ఉంటుంది. ప్రస్తుత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు నుంచి సోము వీర్రాజు వరకూ మాటల తోనే ఎదిగారు. ప్రజాబలం పెద్దగా లేకపోయినా వారి వాగ్దాటి వారికి పదవులను తెచ్చిపెట్టింది. కేవలం మాటలు ఉంటే చాలా? ప్రజామోదం అవసరం లేదా? అంటే బీజేపీ నేతల వద్ద సమాధానం లేదు. ఏపీ బీజేపీ ఈ ముప్ఫయి నెలల కాలంలో ఒక పెద్ద కార్యక్రమం చేపట్టిన దాఖలాలు ఏమైనా ఉన్నాయా? అంటే లేవనే చెప్పాలి. రామతీర్థం, అంతర్వేదీ ఘటనల సమయంలో కొంత హడావిడి చేసిన బీజేపీ నేతలు తర్వాత కార్యాలయానికే పరిమితమయ్యారు. సోము వీర్రాజు పార్టీ అధ్యక్షుడు అయిన తర్వాత భారీ కార్యక్రమాలు చేపట్టిన పరిస్థితి లేదు. తిరుపతి, బద్వేలు ఉప ఎన్నికల్లో మాత్రం పోటీ చేసి ఓటమిపాలయ్యారు. కపిల తీర్థం నుంచి రామతీర్థం వరకూ పాదయాత్ర అని ప్రకటించి తర్వాత వెనక్కు తగ్గారు. అలాగే అమరావతి రైతుల కోసం పాదయాత్ర అని చెప్పి దానిని కూడా వాయిదా వేశారు. ఇక కేంద్ర నాయకత్వం వత్తిడి మేరకు ఒక సభ పెట్టి వైసీపీని, టీడీపీని తిడితే ప్రజామోదం లభిస్తుందా? ప్రజలు గంపగుత్తగా వీరికి ఓట్లు వేస్తారా? వీరి డైలాగులు విని పోలింగ్ కేంద్రాలకు పరుగులు తీసి కమలం గుర్తుపై బటన్ నొక్కుతారా? కానీ బీజేపీ నేతలు మాత్రం అదే భ్రమల్లో ఉన్నారు. ఈ సభతో వైసీపీ పని అయిపోయిందట. టీడీపీ ఇక దుకాణం బంద్ చేయాల్సిందేనట. తాము మాత్రం బుగ్గ కారు కోసం ఇంట్లో కూర్చుని వెయిట్ చేస్తారట. ఇదీ ఏపీ బీజేపీ నేతల పరిస్థితి. పొరుగు జిల్లాల్లో అక్కడి బీజేపీ నేతలు ఎలాంటి ఆందోళనలు చేస్తున్నారో తెలుసుకుని కాస్త నేలమీదకు దిగితే బాగుంటుంది.

జిన్నా టవర్ పై పొలిటిక్స్

జిన్నా టవర్. గుంటూరులో ల్యాండ్ మార్క్. దేశానికి స్వాతంత్ర్యం రాకముందునుంచే అదక్కడ ఉంది. ఇప్పటికీ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఫేమస్ పాయింట్. జిన్నా టవర్ అనే పేరే గాని.. ఇంతకీ ఆ 'జిన్నా' ఎవరో.. ఆయన ఎక్కడి వారో.. గుంటూరువాసులకు అంతగా తెలీక పోవచ్చు. పిలవడమే గానీ.. ఆ పేరు గురించి వారెప్పుడూ అంతగా పట్టించుకున్నది లేదు. కానీ, ఇన్నాళ్లకి ఏపీ బీజేపీ నేతలు జిన్నా పేరును పట్టించుకున్నారు. అదేంటి? పాకిస్తాన్‌కు చెందిన జిన్నా పేరును.. ఆ దేశ ద్రోహి పేరును.. మన గుంటూరులో పెట్టడమేంటి? అంటూ ఇవాళే నిద్ర లేచారు ఏపీ కమలనాథులు. ఉదయానే బీజేపీ కార్యదర్శి సత్యకుమార్ జిన్నా టవర్‌పై వివాదం రాజేశారు. జిన్నా పేరు తొలగించి.. అబ్దుల్ కలాం పేరునో.. గుర్రం జాషువా పేరునో పెట్టాలని డిమాండ్ చేశారు. ఆయనకు వీర్రాజు, విష్ణువర్ధన్‌రెడ్డిలు వంతపాడారు. గంటల గ్యాప్‌లోనే ఈ విషయం తెలుసుకొని.. పక్క రాష్ట్రం తెలంగాణలోని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వారి టోన్‌కు మరింత బేస్ యాడ్ చేశారు. జిన్నా పేరు తీసేస్తారా.. లేక, ఏకంగా టవర్‌నే కూల్చేయమంటారా? అంటూ రాజాసింగ్ తనదైన స్టైల్‌లో వార్నింగ్ ఇచ్చారు. ఇలా.. జిన్నా టవర్‌పై బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తూనే ఉన్నారు. బీజేపీ నేతల తీరు చూసి.. గుంటూరువాసులు విసుక్కుంటున్నారు. మాకు లేని అభ్యంతరం.. మీకెందుకు? అంటూ ప్రశ్నిస్తున్నారు. దశాబ్దాలుగా హిందూ-ముస్లిం అనే తేడా లేకుండా గుంటూరులో కలిసుంటున్నామని.. ఇప్పుడు మీరొచ్చి.. జిన్నా పేరుతో రాజకీయం చేసి.. అనవసర ఉద్రిక్తతలను రెచ్చగొట్టొద్దని మండిపడుతున్నారు. విజయవాడలో సోము వీర్రాజు వారు వల్లించిన చీప్ లిక్కర్ వ్యాఖ్యలతో పార్టీకి తీవ్ర డ్యామేజ్ జరిగిందని.. ఆ టాపిక్ నుంచి పబ్లిక్ అటెన్షన్ డైవర్ట్ చేసేందుకే.. ఇలా గుంటూరు జిన్నా టవర్ పేరును ఇష్యూగా మారుస్తున్నారనే విమర్శలూ వస్తున్నాయి.



# తమ్మినేని పాండు జన్మదినం

కావలి డిశంబర్ 31ప్రజాపాలన ప్రతినిధి :జె.డి.ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కావలిలోని విశ్వదయ హైస్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛంధ సంస్థల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు తమ్మినేని పాండు జన్మదినం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండడం చాలా గొప్ప గుణం. సేవా గుణం కలిగిన పాండు భవిష్యత్తులో మంచి కార్యక్రమాలు చేయాలని కోరారు. స్వచ్ఛంధ సేవకురాలు షేక్ కాదర్ బీ మాట్లాడుతూ చిన్న పిల్లల మధ్య పుట్టిన రోజు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రదానోపాధ్యాయులు ఎన్. ద్వారాకానాథ్ చౌదరి, ఉపాధ్యాయురాలు జి.కళ్యాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చీరాల జక్కావారి వీదిలో ఓమైక్రాన్ కలకలం..



చీరాల(ఒంగోలు) : చీరాలపట్టణం 4వవార్డు జక్కావారివీధికి చెందిన మహిళకు, ఓమైక్రాన్ సోకినట్లు వైద్య పరీక్షల్లో నిర్ధారణైనట్లు మున్సిపల్ కమిషనర్ సిహెచ్.మల్లేశ్వరరావు తెలిపారు. ఆ ప్రాంతాన్ని ఈ పాటికే కంటైన్‌మెంట్ జోన్‌గా ప్రకటించి, ఆంక్షలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆ ప్రాంతంలో జ్వరం పరీక్షలు చేశామన్నారు. మహిళకు సంబంధించిన కుటుంబసభ్యులను వైద్యపరీక్షల నిమిత్తం,ఒంగోలు రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు. ఆమె కుటుంబంలోని మిగిలిన ముగ్గురికి నెగెటివ్ వచ్చినట్లు తెలిపారు. పారిశుధ్యపనులు చేస్తున్నామని తెలిపారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల ప్రజలు భౌతిక దూరం పాటిస్తూ, మాస్కులు ధరించాలని, కోవిడ్ నిబంధనలు పాటించాలని చెప్పారు. అందరూ వ్యాక్సిన్ తీసుకోవాలని కోరారు.

## తెలంగాణలో నా సినిమాలను రిలీజ్ చేయను..!



తెలుగు రాష్ట్రాల్లో గత కొన్ని రోజులుగా సినిమా టికెట్ ధరల అంశం మీద చర్చలు జరుగుతున్నాయి. ఓవైపు ఆంధ్రప్రదేశ్ లో టికెట్ రేట్లు నియంత్రిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. మరోవైపు తెలంగాణలో సినిమా టికెట్ ధరల పెంపుకు అనుమతిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ధరలు పెంచడం వల్ల పెద్ద సినిమాలకు లాభం చేకూరుతుందే కానీ.. చిన్న చిత్రాలను నష్టం కలుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల టాలీవుడ్ నిర్మాత నట్టి కుమార్ తెలంగాణ రాష్ట్రంలో సినిమా టికెట్ ధరలు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల అసహనం వ్యక్తం చేశారు. సినిమా టికెట్ ధరలు పెంచటం వల్ల చిన్న సినిమాలకు అన్యాయం జరుగుతుందని.. మల్టీప్లెక్స్ లో సినిమా చూడాలనుకునే సామాన్యుడి కల.. కలగానే మిగిలిపోతుందని తెలిపారు. ప్రభుత్వం పది రోజుల్లో టికెట్ రేట్ల నిర్ణయంపై వెనక్కి తగ్గకుంటే.. తెలంగాణ హైకోర్టుని ఆశ్రయిస్తానని నట్టి కుమార్ అన్నారు. అయితే ఇప్పుడు మరోసారి ఈ విషయంపై మాట్లాడిన నట్టి కుమార్.. టిక్కెట్ ధరలు అధికంగా ఉన్న కారణంగా ఇకపై తెలంగాణలో తాను నిర్మించే సినిమాలను విడుదల చేయనని ప్రకటించారు. పెంచిన రేట్లతో చిన్న సినిమాలను విడుదల చేయడం కష్టతరంగా మారుతుందని.. ప్రేక్షకులు అంత రేటు పెట్టి చిన్న చిత్రాలను చూడటానికి థియేటర్లకు రారని అభిప్రాయ పడ్డారు. ఏపీలో మాదిరిగా తెలంగాణ ప్రభుత్వం కూడా టిక్కెట్ రేట్లు నియంత్రించి.. చిన్న సినిమాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోపై పునరాలోచించాలని.. ఫ్లెక్సిబుల్ రేట్లు ఉండేలా మార్పులు చేయాలని.. అలానే చిన్న సినిమాల కోసం ఐదో షోకు అనుమతి ఇవ్వాలని నట్టి కుమార్ కోరారు. వచ్చే నెల 5వ తారీఖు లోపల దీనిపై ప్రభుత్వం ఏదొక నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నానని అన్నారు. ఒకవేళ ఇదే రేట్లతో సినిమాలు రిలీజ్ చేయాల్సి వస్తే మాత్రం తన నిర్మాణంలో విడుదలకు సిద్ధమైన 9 సినిమాను తెలంగాణాలో రిలీజ్ చేయలేనని నిర్మాత ప్రకటించారు. డబ్బులు పోగొట్టుకోకూడదనే ఉద్దేశ్యంతో ఇలాంటి నిర్ణయం తీసుకున్నానని.. పబ్లిసిటీ ఖర్చు అయినా మిగులుతుందని నట్టి కుమార్ అన్నారు. చిన్న నిర్మాతలు అందరూ దీని గురించి ఆలోచించాలని.. డబ్బులు వస్తున్నాయని అనుకుంటే నిరభ్యంతరంగా తమ సినిమాలను విడుదల చేసుకోవచ్చని.. ఒకవేళ పెట్టిన పెట్టుబడికి అదనంగా నష్టపోతున్నారు అనుకుంటే ఆలోచించి నిర్ణయం తీసుకోమని నట్టి కుమార్ పేర్కొన్నారు.

## బంగార్రాజు టీజర్ కి ముహూర్తం ఫిక్స్!




అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, రమ్య కృష్ణ, కృతి శెట్టి లు ప్రధాన పాత్రల్లో కళ్యాణ్ కృష్ణ దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం బంగార్రాజు. ఈ చిత్రం ను జీ స్టూడియోస్ మరియు అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై నిర్మిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలు, వీడియో లు, పాటలు విడుదల అయ్యి ప్రేక్షకులను అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఈ చిత్రం కి సంబంధించిన టీజర్ పై ఒక క్లారిటీ వచ్చింది. చిత్ర యూనిట్ టీజర్ విడుదల కి ముహూర్తం ఫిక్స్ చేయడం జరిగింది. అందుకు సంబంధించిన ఒక పోస్టర్ ను సోషల్ మీడియా ద్వారా వెల్లడించడం జరిగింది. ఈ చిత్రం టీజర్ ను జనవరి 1, 2022 ఉదయం 11:22 గంటలకు విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. ఈ చిత్రం లో రావు రమేష్, బ్రహ్మాజీ వెన్నెల కిషోర్, ఘూన్సి, అనిత చౌదరీ లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి బరిలో దింపేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది.

## శర్వానంద్ ఈసారి గట్టిగా కొట్టేలా ఉన్నాడు



కెరీర్ ప్రారంభం నుంచి కొత్త తరహా చిత్రాలతో తన ప్రత్యేకతని చాటుకుంటూనే వున్నారు హీరో శర్వానంద్. మహానుభావుడు తరువాత శర్వా ఆ స్థాయి హిట్ మాట విని చాలా కాలమవుతోంది. ఆ తరువాత చేసిన ఏ సినిమా పెద్దగా ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయింది. చాలా ఆశలు పెట్టుకున్న జాను శ్రీకారం మహా సముద్రం కూడా శర్వాని నిరాశ పరిచాయే కానీ ఆశించిన స్థాయి విజయాల్ని అందించలేకపోయాయి. దీంతో ఈ సారి గట్టిగా కొట్టాలని ఫిక్సయినట్టున్నాడు. శర్వానంద్ నటిస్తున్న ద్విభాషా చిత్రం ఒకే ఒక జీవితం. ఈ చిత్రం తెలుగు తమిళ భాషల్లో ఏక కాలంలో రూపొందుతోంది. శర్వా నటిస్తున్న తొలి బైలింగ్వల్ మూవీ ఇది. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్పై ఎస్. ఆర్. ప్రభు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆదిత్య 369 తరహాలో సైన్స్ ఫిక్షన్ గా ట్రైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ తో ఓ గమ్మత్తైన కథ కథనాలతో ఈ సినిమా సాగబోతోంది. ఈ చిత్రం ద్వారా శ్రీకార్తీక్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రీతు వర్మ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో శర్వాకు మదర్ గా అమల అక్కినేని నటిస్తున్నారు. ఇందులో శర్వాకు స్నేహితులుగా ప్రియదర్శి వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపిస్తుండగా సైంటిస్ట్ గా నాజర్ కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టైటిల్ పోస్టర్ హీరో శర్వానంద్ స్నీక్ పీక్ సినిమాపై ఆసక్తిని రేకెత్తించాయి. తాజాగా హీరో సూర్య రిలీజ్ చేసిన ఈ చిత్ర టీజర్ సినిమా సరికొత్తగా వుంటుందనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఇప్పుడు నేను చెప్పబోయే విషయానికి మీరు ఆశ్చర్యపోవచ్చు.. అసలు నమ్మకపోవచ్చు కూడా.. కానీ మీరిది నమ్మే తీరాలి అంటూ నాజర్ డైలాగ్ లతో మొదలైన టీజర్ సినిమా ఆద్యంతం సరికొత్తగా వుంటుందని తెలియజేస్తోంది. తాజాగా విడుదల చేసిన టీజర్ కి అనూహ్య స్పందన లభిస్తోంది. సినిమా గతంలో బాలకృష్ణ హీరోగా వచ్చిన ఆదిత్య 369 చిత్రం తరహా టైమ్ మెషీన్ నేపథ్యంలో సాగుతుందని తెలుస్తోంది. నాజర్ ఓ సైంటిస్ట్. ప్రజెంట్ నుంచి పాస్ట్ కి వెళ్లే ఓ టైమ్ మెషీన్ ని కనిపెడతాడు. అయితే ఈ టైమ్ మెషీన్ ద్వారా శర్వా తన ఇద్దరు స్నేహితులు ప్రియదర్శి వెన్నెల కిషోర్ లతో కలిసి తన బాల్యంలోకి వెళ్లినట్టుగా చూపించారు. నాజర్ పెట్టిన కండీషన్ తో తన ఇద్దరు స్నేహితులతో కలిసి బాల్యం లోకి వెళ్లిన శర్వా ఏం చేశాడు? తిరిగి ప్రస్తుత కాలంలోకి వచ్చాడా? తన తల్లి జ్ఞాపకాల కోసమే గతంలోకి వెళ్లాడా? ఇంకేదైనా బలమైన కారణం వుందా? అన్నది తెలియాలంటే ఒకే ఒక జీవితం చూడాల్సిందే. సినిమాకు సైంటిఫిక్ అంశాలని జోడించి టైమ్ మెషీన్ నేపథ్యంలో భావోద్వేగాల సమాహారంగా సరికొత్త కథగా ఈ మూవీని తెరకెక్కించినట్టుగా తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించి మరో విశేషం ఏంటంటే పెళ్లి చూపులు ఫేమ్ తరుణ్ భాస్కర్ ఈ చిత్రానికి మాటలు రాయడం. జేక్స్ బిజోయ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. దర్శకుడు శ్రీకార్తీక్ డ్రీమ్ ప్రాజెక్ట్ గా రూపొందిన ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో వుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ చిత్రాన్ని రెండు భాషల్లో ఒకేసారి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. కొత్త కథ డ్రీమ్ వారియర్ సినిమాపై ప్రేక్షకుల కున్న నమ్మకం.. నిర్మాత ఎస్. ఆర్. ప్రభు జడ్జిమెంట్.. టైమ్ మెషీన్ నేపథ్యం.. టీజర్కు లభిస్తున్న అనూహ్య స్పందన వెరసి ఈ సినిమాతో శర్వానంద్ గట్టిగా బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

## మహేష్ సరసన సమంత జాక్ పాట్

పుష్ప ఐటమ్ నంబర్ ఊ అంటావా ఊఊ అంటావా?.. ట్రెండ్ సెట్టర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ పాటలో బోల్డ్ మూవ్స్ తో సామ్ అదరగొట్టేయడంతో యూత్ తనని ఆరాధిస్తున్నారు. అటు ఉత్తరాది వారికి ఫ్యామిలీమ్యాన్ 2 సిరీస్ తో సామ్ బాగా కనెక్టయ్యింది. రాజీ అనే తీవ్రవాదిగా నటిస్తూ బోల్డ్ యాంగిల్ ని ఆవిష్కరించిన సామ్ కి నార్త్ యూత్ కనెక్టయ్యి ఉన్నారు. అందుకే ఇప్పుడు వరుసగా అగ్ర హీరోలు సమంతను వదులుకునేందుకు ఆసక్తిగా లేరు. వెంట వెంటనే తమ సినిమాలకు లాక్ చేస్తున్నారు. చరణ్.. ఎన్టీఆర్.. మహేష్ లాంటి అగ్ర హీరోల చూపు ఇప్పుడు సమంత పైనే ఉంది. తాజా సమాచారం మేరకు మహేష్ సరసన సమంత నటించనుందని తెలిసింది. త్రివిక్రమ్ దర్శకత్వంలో మహేష్ బాబు ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే పూజా హెగ్డే ఈ మూవీకి కథానాయికగా ఎంపికైంది. 2022లో షూటింగ్ ప్రారంభం కావాల్సి ఉంది. ఇంతలోనే నేమ్ ఛేంజ్ వినిపిస్తోంది. డేట్స్ సమస్య కారణంగా పూజా హెగ్డే ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నదని సమంతను ఎంపిక చేసుకున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికి ఇవి ఊహాగానాలే.. కానీ ఒక సెక్షన్ సోషల్ మీడియాలో ఈ వార్త వైరల్ గా హల్ చల్ చేస్తోంది. విడాకుల తర్వాత సమంత తనను తాను మళ్లీ బిగ్ గేమ్ లోకి తీసుకువచ్చే ఒక పెద్ద చిత్రం కోసం వెతుకుతోంది. అది ఈ సినిమా అవుతుందా.. లేదా? అనేదానికి కాలమే సమాధానం చెబుతుంది.



## విశ్వనటుడి తర్వాత ఆ స్థానం ఉదయ్ కిరణ్ కే!



దివంగత నటుడు ఉదయ్ కిరణ్ సినిమా కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. హీరోగా చిత్రంతో మొదలైన ఆయన సినీ ప్రస్థానం అంచెలంచెలుగా స్టార్ హీరోగా ఎదిగాడు. వరుస విజయాలతో టాలీవుడ్ లో అనతి కాలంలోనే స్టార్ హీరోగా ఖ్యాతికెక్కాడు. చిత్రం తర్వాత నువ్వు నేను, మనసంతా నువ్వే చిత్రాలతో హ్యాట్రిక్ అందుకున్నాడు. వారసులు లేని రాజ్యంలో ఉదయ్ కిరణ్ హీరోగా ఓ వెలుగు వెలిగాడు. మెగాస్టార్ చిరంజీవి ఇంట అల్లుడు అయ్యేంతగా ఫేమస్ అయ్యాడు. అయితే యంగ్ హీరో కెరీర్ ఒక్కసారిగా టర్న్ తీసుకుంది. ఎంత వేగంగా ఎదిగాడో అంతే వేగంగా ఫెయిల్యూర్స్ ఆయన్ని వెనక్కి నెట్టాయి. ఆ తర్వాత వైవాహిక జీవితం.. ఇబ్బందులు ఆయన్ని తీవ్ర డిప్రెషన్ లోకి నెట్టేసాయి. అయినా వాటిని సైతం ఎదుర్కొని కొన్నాళ్ల పాటు కెరీర్ ని మళ్లీ ట్రాక్ లోకిఎక్కించాలని గట్టి ప్రయత్నాలు చేసాడు. అయినా తాను ఒకటి తలిస్తే దైవం మరొకటి తలిచింది. చిత్రం తో మదలైన సినీ ప్రయాణాన్ని అదే చిత్రం చెప్పిన కథతో ముగించాడు. తీవ్ర డిప్రెషన్ లోకి వెళ్లి ఆత్మహత్య చేసుకుని తనువు చాలించాడు. అలా ఉదయ్ కిరణ్ జీవితం ముగిసింది. అయితే విశ్వనటుడు కమల్ హాస్ తర్వాత అంతటి ఖ్యాతిని ఉదయ్ కిరణ్ దక్కించుకున్నాడు. కమల్ హాసన్ తర్వా నటుడిగా ఫిలింఫేర్ అవార్డు అందుకున్న అతిపిన్న వయస్కుడిగా ఉదయ్ రికార్డుకి ఎక్కాడు. ఉదయ్ కిరణ్ చివరిగా చిత్రం చెప్పిన కథలో నటించాడు. ఆ సినిమా షూటింగ్ మొత్తం పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా చివరి దశలో ఉన్నాయి. త్వరలోనే రిలీజ్ చేయాలనుకుంటున్నారు. ఇంతలోనే ఉదయ్ కిరణ్ శ్రీనగర్ కాలనీ నివాసం ఉంటోన్న ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చివరి సినిమా చూసుకోకుండానే ఉదయ్ తనువు చాలించాడు.

## పెళ్లైన తగ్గేదేలే అంటూ దూసుకుపోతున్న భామలు!



పెళ్లైన తర్వాత కొంత మంది భామలు స్పీడ్ తగ్గిస్తారు. కొన్ని కట్టుబాట్లు అంటూ ఉన్నాయి కాబట్టి వాటిని బ్రేక్ చేయకుండా బ్యాలెన్స్ చేస్తుంటారు. సెలక్టివ్ గా స్క్రిప్ట్ లను ఎంపిక చేసుకుని కెరీర్ ని ప్లాన్ చేసుకుంటారు. అయితే మరికొంత మంది మాత్రం వృత్తిని వృత్తిగానే భావించి పాత్రలకు న్యాయం చేయాలంటూ ఏమాత్రం వెనక్కి తగ్గరు. పర్సనల్ లైఫ్ వేరు..ప్రొఫెషనల్ లైఫ్ వేరు అంటూ రెండిటినీ డివైడ్ చేసి కెరీర్ ని ప్లాన్ చేసుకుంటారు. అలాంటి వాళ్లలో నేటి జనరేషన్ చూసుకుంటే కరీనా కపూర్..ప్రియాంకచోప్రా.. లారాదత్తా.. రాధికా ఆప్టే..సమంత లాంటి వారు ముందు వరుసలో కనిపిస్తున్నారు. టాలీవుడ్ హీరోయిన్ సమంత నాగచైతన్యని వివాహం చేసుకున్న తర్వాత ఆఫ్ ది స్క్రీన్...ఆన్ ది స్క్రీన్ ఎలా చెలరేగిందో చెప్పాల్సిన పనిలేదు. ఫ్యామిలీ మ్యాన్-2 వెబ్ సిరీస్ లో బోల్డ్ సన్నివేశాల్లో నటించి హాట్ టాపిక్ గామారింది. సామ్ ఇలా నటించడంపై అక్కినేని అభిమానుల భగ్గుమన్నారు. అయినా సమంత డోంట్ కెరీర్ అంటూ ముందుకు వెళ్లిపోయింది. ప్రస్తుతం ఆ జంట విడాకుల తో వేరైన సంగతి తెలిసిందే. ఇక రాధిక ఆప్టే సినిమాల్లోకి రాకముందే పెళ్లి చేసుకుంది. ఆమె నటించే ఇంటిమేట్ సన్నివేశాల గురించి అయితే చెప్పాల్సిన పనిలేదు. వెబ్ సిరీస్ ల్లో నెట్ ఫ్లిక్స్ కే హాట్ బ్రాండ్ అంబాసిడర్ లా మారిపోయింది. అంతగా ఆ వేదికపై ఫేమస్ అయింది. గ్లోబల్ స్టార్ గా వెలిగిపోతున్న ప్రియాంక చోప్రా ఏకంగా హాలీవుడ్ కి వెళ్లి మరీ రొమాంటిక్ సన్నివేశాల్లో చెలరేగిపోతుంది. వృత్తి విషయంలో ఏమాత్రం రాజీకి రాకుండా విమర్శలు వెల్లు వెత్తినా వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగిపోతుంది. ఇటీవలే ది వాంటెడ్ టైగర్ లో బోల్డ్ సీన్స్ లో మునిగి తేలింది. కరీనా కపూర్ సైఫ్ అలీఖాన్ ని పెళ్లి చేసుకున్న తర్వాత ఇంటిమేట్ సన్నివేశాలు ఏమాత్రం బ్రేకులు వేయలేదు. ఇటీవలే కీ అండ్ కాలో అర్జున్ కపూర్ తో ఓ రేంజ్ లో బోల్డ్ సన్నివేశాల్లో నటించింది. మహేష్ భూపతిని పెళ్లాడిన తర్వాత లారా దత్తా రొమాన్స్ లో ఏమాత్రం వేగం తగ్గించలేదు. హిక్కప్స్ అండ్ హుకప్స్ లో బోల్డ్ సీన్స్ లో చెలరేగిన సంగతి తెలిసిందే.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com